






అర్ధరాత్రి వరకు.. పోలింగ్

- రిసెప్షన్ సెంటర్లకు చేరిన ఈవీఎంలు
- మంగళవారం మధ్యాహ్నాంతో ప్రక్రియ ముగింపు
- స్ట్రాంగ్‌రూంల్లో నేతల భవిష్యత్‌కు కట్టుదిట్టమైన భద్రత
- గంటల తరబడి సాగిన ప్రక్రియ.. ఊపిరి పీల్చుకున్న యంత్రాంగం



ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూంలకు సీళ్లు వేయిస్తున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఎన్నికల పరిశీలకులు

గుంటూరు, మే 14: సోమవారం పోలింగ్ సందర్భంగా సాయంత్రం 6గంటలకు గడువు ముగిసే సమయానికి క్యూలో ఉన్న వారందరికీ ఓటు వేసే సౌలభ్యాన్ని ఈసీ కల్పించింది. దీంతో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి వరకు పోలింగ్ జరిగింది. తేదీ మారితే సాంకేతికంగా ఈవీఎంల విషయంలో కొన్ని మార్పులు చేయాల్సిఉండేది. అయితే అర్ధరాత్రి 12 గంటల లోపలే పోలింగ్ ప్రక్రియను అధికారులు ముగించారు. ఆ తర్వాత పోలీసు రక్షణలో ఆయా నియోజకవర్గాలకు సంబంధించి ఈవీఎంలను పోలీసు రక్షణలో రిసెప్షన్ సెంటర్లకు తరలించారు. పోలింగ్ బూత్‌ల్లో ఓటింగ్ ముగిసిన తర్వాత ఏజంట్ల సమక్షంలో సీల్‌వేసిన ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్స్‌కు తరలించారు. దీంతో అర్ధరాత్రి తర్వాత పోలింగ్‌కేంద్రాల నుంచి ఈవీఎంలతో బస్సుల్లో బయలుదేరిన సిబ్బంది, మంగళవారం ఉదయం వరకు రిసెప్షన్ సెంటర్లకు వస్తూనేఉన్నారు. దీం తో గుంటూరు లోక్‌సభ, అసెంబ్లీలకు సంబంధించి నాగార్జున యూనివర్సిటీ, బాపట్లకు సంబంధించి బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల, పల్నాడుకు సంబంధించి నరసరావుపేట సమీపంలోని జేఎన్‌టీయూ కళాశాలల్లోని రిసెప్షన్ సెంటర్లు రాత్రంతా సందడిగా మారాయి. నియోజకవర్గాల వారీగా కేటాయించిన స్టాల్స్‌లో ఆర్వోల సమక్షంలో ప్రక్రియ పూర్తిచేశారు. కలెక్టర్, ఎస్పీ, సంబంధిత ఆర్వోల సమక్షంలో స్ట్రాంగ్‌రూంలలో ఈవీఎంలను భద్రపరిచి సీల్‌వేసే ప్రక్రియ మంగళవారం మధ్యాహ్నం వరకు కొనసాగింది. పోలింగ్ ప్రక్రియ ముగించి ఈవీఎంలను స్ట్రాంగ్ రూంలకు తరలించడంతో విధుల్లో పాల్గొన్న యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది.

స్ట్రాంగ్‌రూముల్లో నేతల భవిష్యత్

లక్షలాదిమంది ప్రజలు వ్యయప్రయాసలుకోర్చి ఇచ్చిన తీర్పు స్ట్రాంగ్ రూముల లో భద్రంగా ఉంది. గుంటూరు, నరసరావుపేట, బాపట్లలోని రిసెప్షన్ కేంద్రాల్లోని స్ట్రాంగ్ రూంల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటుచేశారు. సీసీ కెమెరాలు అమర్చారు. 24 గంటలపాటు ప్రత్యేక నిఘా విభాగం సీసీ కెమెరాల ద్వారా భద్రతను పర్యవేక్షిస్తుంది. ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు స్ట్రాంగ్‌రూమ్స్ వద్ద రెండంచల భద్రత ఏర్పాటుచేయాల్సి ఉంది. అయితే అధికారులు మూడంచెల భద్రత ఏర్పాటుచేశారు. మొదటి అంచెలో నాలుగు ప్లటూన్‌ల కేంద్ర సాయుధ బలగాలను నియమించారు. రెండో అంచెలో రాష్ట్రస్థాయి సాయుధ బలగాలు భద్రతను నిరంతరం పర్యవేక్షిస్తుంటాయి. మూడో అంచలో డీఎస్పీ స్థాయి అధికారి నేతృత్వంలో సివిల్ పోలీసులు 24 గంటల పాటు విధులు నిర్వహిస్తుంటారు. కౌంటింగ్‌కు 20 రోజుల గడువు ఉండడంతో స్ట్రాంగ్ రూమ్స్‌లో ఉన్న ఈవీఎంల భద్రతపై ఎన్నికలసంఘం అధికారులు కూడా ప్రత్యేకదృష్టి సారించారు. దీంతో స్ట్రాంగ్‌రూంల్లోని ఈవీఎంల భద్రతపై గుంటూరు ఎస్పీ తుషార్ డూడి పర్యవేక్షిస్తున్నారు.

వెల్లివిరిసిన మహిళా చైతన్యం

గుంటూరు, మే 14 (ఆంధ్రజ్యోతి): ఓటుకు ఓటర్లు పోటెత్తగా మహిళా చైతన్యం వెల్లివిరిసింది. పురుషులకంటే మహిళాలే అధికంగా ఓటుహక్కును వినియోగించుకున్నట్లు పోలింగ్ లెక్కలు తెలియజేస్తున్నాయి. జిల్లాలో మొత్తం 17,91,543మంది ఓటర్లు ఉండగా పురుషులు 685986మంది, 725955మంది మహిళలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. అంటే పురుషుల కంటే 39,969 మహిళా ఓట్లు అధికంగా పోలయ్యాయి. మంగళవారం రాత్రికి పోలింగ్‌శాతం లెక్కలు కొలిక్కివచ్చాయి. ప్రిసైడింగ్ అధికారుల వద్ద అన్ని రిపోర్టులు, ఫారం తీసుకున్న అనంతరం క్రోఢీకరించి తుది పోలింగ్ శాతాన్ని జిల్లా యంత్రాంగం కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదించింది. ఆ ప్రకారం జిల్లాలో 78.81శాతం పోలింగ్ నమోదైంది. అత్యధికంగా తాడికొండలో 87.47, అతి తక్కువగా గుంటూరు పశ్చిమలో 66.53 పోలింగ్ నమోదైనట్లు జిల్లా ఎన్నికల అధికారి వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. కాగా 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గుంటూరు లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో 77.11శాతం పోలింగ్ నమోదైంది. దాంతో పోల్చుకుంటే ఈ దఫా 1.70 శాతం పోలింగ్ అధికంగా నమోదైంది.

తగలబెట్టండి.. చంపేయండి

- మన జోలికి రావాలంటే గుండెలదరాలి
- తెలంగాణ హాల్దియా నుంచి వచ్చిన రౌడీలు
- 300 మందితో పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి హల్‌చల్
- కారంపూడిలో టీడీపీ కార్యాలయం ధ్వంసం.. కారు దహనం
- పల్నాడులో పోలింగ్ అనంతరమూ పెట్రేగిన వైసీపీ మూకలు
- కొత్త గణేశునిపాడులో కాసు, అనిల్‌కుమార్ హల్‌చల్
- సంతగుడిపాడు.. మాదలలో టీడీపీ వర్గీయులపై దాడులు
- పల్నాడులో భయం భయం.. భారీగా పోలీసుల మోహరింపు

మాచర్ల నియోజకవర్గంలో మనకు ఎదురుండకూడదు. ఎదిరించే వారిని అంతం చేద్దాం. పోలింగ్ రోజున మనపై ఎదురు తిరుగుతారా.. నా కొడుకులందరినీ చంపేద్దాం.. ఆస్తులు తగలబెడదాం.. మన పేరు చెప్తే నియోజకవర్గం మొత్తం హడలిపోవాలి.. పది కాలాలపాటు మన జోలికి రావాలంటే ప్రత్యర్థుల గుండెలు అదిరిపోవాలి. తన్నండి.. తరమండి.. తగలబెట్టండి.. ఎవర్నీ వదిలిపెట్టొద్దు.

- అంటూ ఎమ్మెల్యే పీఆర్కే సోదరుడు వెంకట్రామిరెడ్డి రౌడీ మూకలను రెచ్చగొట్టాడు.

కారంపూడి, మాచర్లటౌన్, మాచవరం, నరసరావుపేట, మే 14: పల్నాడులో పోలింగ్ అనంతరం నెలకొన్న పరిణామాలకు పిన్నెల్లి సోదరుడి వ్యాఖ్యలే నిదర్శనం. ఎన్నికలకు ముందు దాడులు, దౌర్జన్యాలతో భయాందోళనలు సృష్టించిన వైసీపీ మూకలు పోలింగ్ అనంతరం కూడా పెట్రేగిపోయారు. పోలింగ్ రోజైన సోమవారం మధ్యాహ్నం నుంచి పల్నాడు జిల్లాలో పలు ప్రాంతాల్లో టీడీపీ వర్గీయులే లక్ష్యంగా దాడులకు దిగారు. మంగళవారానికి ఈ దాడుల పరంపర పతాకస్థాయికి చేరింది. ముందస్తు చర్యలు తీసుకోవడంలో పోలీస్ శాఖ విఫలమైంది. దీంతో వైసీపీ శ్రేణులకు అడ్డంకి లేకుండా పోయింది. వైసీపీ మూకలు దాడుల నేపథ్యంలో ఏ నిమిషంలో ఏమి జరుగుతుందోనని ప్రజలు భయంభయంగా గడపాల్సి వచ్చింది. కారంపూడిలో వైసీపీ రౌడీ మూకలు చెలరేగిపోయాయి. టీడీపీ కార్యాలయంలో ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు తండా మస్తాన్‌వలికి చెందిన కారును ఆపి అందులో ప్రయాణిస్తున్న ఇద్దర్ని కొట్టి కారును దహనం చేశారు. వెంకట్రామిరెడ్డితో మాచర్ల నుంచి వచ్చిన 300 మంది రౌడీమూకలు కారంపూడిలో చెలరేగిపోయాయి. గృహాలపై, షాపులపై దాడి చేసి విధ్వంసం సృష్టించారు. మహిళలు ఇళ్ల తలుపులు వేసుకుని బిక్కుబిక్కుమంటూ తలదాచుకున్నారు. బ్రహ్మారెడ్డి డౌన్ డౌన్.. చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ వీరంగం చేశారు. చివరకు పోలీసు బలగాలు రాకతో వైసీపీ మూకలు వెనుదిరిగాయి.



కారంపూడిలో ధ్వంసమైన టీడీపీ కార్యాలయం

సీఐ నారాయణస్వామికి గాయాలు

కారంపూడిలో వైసీపీ రౌడీమూకలను నివారించేందుకు వచ్చిన సీఐ నారాయణస్వామి రాళ్ల దాడిలో గాయపడ్డారు. ఎస్పీ బింధుమాదవ్ కారంపూడికి చేరుకున్నారు. సీఐ నారాయణస్వామిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

పిన్నెల్లి సోదరుల హౌస్‌అరెస్టు

మాచర్ల నియోజకవర్గంలో పలుచోట్ల విధ్వంసాలకు పాల్పడిన ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డిలను పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు. పట్టణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తుగా దుకాణాలు మూసి వేయించారు. బస్టాండ్ వద్ద ఎమ్మెల్యే పీఆర్కే ఇంటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

జిల్లా అంతటా 144 సెక్షన్ అమలు

పోలింగ్ రోజున.. పోలింగ్ పూర్తి అయ్యాక వైసీపీ మూకలు విధ్వంసం నేపథ్యంలో జిల్లా అంతటా 144 సెక్షన్ అమలుకు కలెక్టర్ శివశంకర్ మంగళవారం రాత్రి ఉత్తర్వులు జరా చేశారు. దీంతో పోలీసు శాఖ సమస్యాత్మక ప్రాంతాల్లో పికెట్లు ఏర్పాటు చేసింది.

నివురుగప్పిన నిప్పులా నరసరావుపేట

నరసరావుపేటలో కూడా దాడులు జరుగుతాయన్న సమచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. నరసరావుపేటలో పరిస్థితి నివురుగప్పిన నిప్పులా ఉంది. పట్టణవాసులు ఎప్పుడు ఏం జరుగుతుందోన్న భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. సోమవారం రాత్రి వైసీపీకి చెందిన యువకులు కర్రలతో ద్విచక్ర వాహనాలపై హల్‌చల్ చేశారు. రోడ్డుపై ఉన్న అమాయకులపై దాడి చేసి భయభ్రాంతులకు గురిచేశారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, టీడీపీ అభ్యర్థి డాక్టర్ అరవిందబాబు గృహాలు, పార్టీ కార్యాలయాల వద్ద పోలీసు పికెట్లు ఏర్పాటు చేశారు. రొంపిచర్ల మండలం సంతగుడిపాడులో మంగళవారం బీసీ వర్గీలపై వైసీపీ శ్రేణులు దాడి చేశాయి. దాడిలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు గాయ పడ్డారు. గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు.

టీడీపీ శ్రేణులకు అండగా జిల్లాకు పార్టీ ప్రత్యేక కమిటీ

మాచర్లలో హింసాత్మక సంఘటనలపై టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు డీజీపీకి ఫిర్యాదు చేశారు. జిల్లాలో జరుగుతున్న హింసాత్మక ఘటనల నేపథ్యంలో కార్యకర్తలకు అండగా నిలబడేందుకు ఏడుగురు సభ్యులతో ప్రత్యేక కమిటీని నియమించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మంగళవారం రాత్రి ఉత్తర్వులు విడుదల చేశారు. కమిటీలో సభ్యులుగా పార్టీ నేతలు వర్ల రామయ్య, నక్కా ఆనందబాబు, బొండా ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర, లావు శ్రీకృష్ణదేవరాయులు, జంగా కృష్ణమూర్తి, జూలకంటి బ్రహ్మారెడ్డిలను నియమించారు.

విందు ఇచ్చి.. విధ్వంసం

మాచర్ల నియోజకవర్గంలోని తన అనుయాయులను పిన్నెల్లి సోదరుడు నమ్మలేదు. దీంతో తెలంగాణలోని నల్గొండ జిల్లా హాలియా మండలం కంభాలపల్లి నుంచి 300 మంది రౌడీలను మాచర్లకి రప్పించారు. వీరందరికీ మాచర్ల-సాగర్ ప్రధాన రహదారిలోని ఆర్టీసీ గ్యారేజీ పక్కన ఉన్న వెంచర్‌లో మందు, విందు ఏర్పాటు చేశారు. వీరందరిని రెచ్చగొట్టి 30 కార్లలో పోగేసుకుని కారంపూడి చెక్‌పోస్టు సెంటర్‌కు చేరుకున్నారు. రాడ్లు, కర్రలు, మారణాయుధాలు చేతబూని 300 మంది రౌడీలు పట్టణంపై విరుచుకుపడ్డారు. టీడీపీ కార్యాలయం ధ్వంసం చేశారు. టీడీపీ నేత కారు దహనం చేశారు. అనంతరం చిరువ్యాపారుల దుకాణాలను ధ్వంసం చేస్తూ రాళ్లు రువ్వారు. సుమారు గంటసేపు టీడీపీ సానుభూతిపరులు ఇళ్లను, దుకాణాలను, వాహనాలను లక్ష్యంగా చేసుకుని విధ్వంసం సృష్టించారు. గురజాల డీఎస్పీ పల్లపురాజు కారంపూడికి చేరుకుని వెంకట్రామిరెడ్డిని, రౌడీమూకలను కారంపూడి నుంచి బయటకు వెళ్లగొట్టారు. కాగా వీరంతా మాచర్ల మండలం రాయవరం జంక్షన్‌కు చేరుకున్నారు. పోలింగ్ రోజున రెంటచింతల మండలం పాలువాయిగేటులో వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన తనయుడుపై జరిగిన దాడిని అవమానంగా బావించి ఆ గ్రామాన్ని ధ్వంసం చేయడానికి సిద్ధమయ్యారు. పోలీసులు అక్కడకు చేరుకుని అడ్డుకున్నారు. అక్కడి నుంచి నేరుగా మాచర్ల పట్టణంలోకి తీసుకొచ్చారు. రౌడీ మూకలు పట్టణ శివారులోని కొత్తపల్లి, రాయవరం జంక్షన్ వంటి పలు నిర్మానుష్యప్రాంతాల్లో తిష్టవేశారు. ఏ క్షణానైనా నియోజకవర్గంలోని టీడీపీ సానుభూతిపరుల గ్రామాలపై పడి దాడి చేయాలని కాసుక్కూర్చున్నారు.

కొత్తగణేశునిపాడులో ఉద్రిక్తత

మాచవరం మండలం కొత్తగణేశునిపాడులో మంగళవారం మధ్యాహ్నం వైసీపీ నేతలు రెచ్చిపోయారు. వైసీపీ నేతల పరామర్శ పేరుతో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులైన అనిల్‌కుమార్, కాసు మహేష్‌రెడ్డి నాలుగు వందల మంది అనుయాయులు కర్రలతో గ్రామంలో వీరంగం సృష్టించారు. టీడీపీ వర్గీయుల ఇళ్లపై రాళ్లతో దాడులకు దిగారు. చల్లగుండ్ల సాంబశివరావు, చల్లగుండ్ల శ్రీనివాసరావు గృహాలకు సంబంధించిన అద్దాలు ధ్వంసమయ్యాయి. అనంతరం వైసీపీ గూండా మూకలు కర్రలతో టీడీపీ వర్గీయుల ఇళ్లపై దాడులు చేసేందుకు ప్రయత్నించగా టీడీపీ వర్గీయులు కూడా దీనికి ప్రతిస్పందించడంతో వివాదం తీవ్రస్థాయికి చేరింది. మాచవరం, పిడుగురాళ్ల, పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు. అయినా పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపేందుకు సిద్ధమయ్యారు. అనంతరం అనిల్‌కుమార్, కాసు మహేష్‌రెడ్డిలను పోలీసులు మరో మార్గం నుంచి పిడుగురాళ్లకి తరలించారు. టీడీపీ వర్గీయులు ఏమి జరుగుతుందోనన్న ఆందోళనతో ఒకచోట గుమిగూడారు. ఆ తర్వాత వైసీపీ మూకలు వివిధ మార్గాల ద్వారా పిడుగురాళ్లకి చేరుకున్నారు. దీంతో వివాదం సద్దుమణిగింది. గ్రామంలో పోలీసు పికెట్ కొనసాగుతుంది. పిడుగురాళ్లలో అనిల్‌కుమార్, కాసు విలేకర్లతో మాట్లాడుతూ ఈ రోజు 400 మందితో వచ్చాం.. ఈ సారి 4 వేల మందితో వస్తామని కొత్తగణేశునిపాడు వాసులను హెచ్చరించారు.



కొత్తగణేశునిపాడులో పార్టీ శ్రేణులతో కలిసి గుంపుగా వెళ్తున్న అనిల్‌కుమార్ యాదవ్, కాసు మహేష్‌రెడ్డి

భారీ హింసకు పన్నాగం?

- హౌస్ అరెస్టులో ఉన్నా ఫోన్‌లో పిన్నెల్లి ఆదేశాలు

హౌస్ అరెస్టులో ఉన్న ఎమ్మెల్యే పిన్నెల్లి బ్రదర్స్ ఫోన్ ద్వారా తన మూకకు ఆదేశాలు ఇస్తూ దాడులు చేసే పన్నాగానికి కుట్ర పన్నుతున్నట్లు టీడీపీ వర్గాలు ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లాయి. నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో వందల మంది ప్రైవేటు సైన్యాన్ని దింపిన పిన్నెల్లి ఈ ఎన్నికల్లో తనకు వ్యతిరేఖంగా నిలిచిన నాయకులను టార్గెట్ చేసుకుని దాడులకు పన్నాగం చేస్తున్నట్లు ఫిర్యాదు చేశాయి. టీడీపీకి మద్దతుగా నిలిచిన మైనారిటీలు ఉండే నాగిరెడ్డి బజారు, మాచర్ల పాతపట్టణం కన్యకాపరమేశ్వరి గుడి సమీపంలో వైసీపీ ప్రైవేటు సైన్యం మోహరించినట్లు టీడీపీ నేతలు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. పిన్నెల్లి సోదరుల ఇంటి మార్గంలో బారికేడ్లు ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం పట్టణంలో రెండు ప్లాటూన్ల ఎస్‌పీఎఫ్ బలగాలు బందోబస్తు నిర్వహిస్తున్నాయి. గుంటూరు నుంచి మరో 100 మంది కేంద్ర బలగాలను మాచర్లకు రప్పించనున్నారు. బస్టాండ్ సెంటర్, రింగురోడ్డు, పార్కు సెంటర్ తదితర ప్రధాన రహదారుల్లో బారికేడ్లు ఏర్పాటు చేశారు. ప్రధాన కూడళ్లలో పోలీసు పికెటింగ్ నిర్వహిస్తున్నారు. ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఎస్పీ బిందుమాధవ్ మాచర్లకు చేరుకున్నారు.

ఎవరు గెలిచినా మీదే గెలుపు

జిల్లా స్థాయి కూపన్ నెం.5

పాఠకుని పూర్తి పేరు : ....

డోరు నెంబరు : .... వీధి పేరు : ....

గ్రామం/పట్టణం : .... మండలం : ....

జిల్లా : .... పోస్టల్ పిన్‌కోడ్ : .... ఫోన్ నెం. ....

గుంటూరు ఉమ్మడి జిల్లాలోని ఒకొక్క అసెంబ్లీ స్థానంలో ఎవరు గెలుస్తారు అనేది, మీరు ఊహించిన అభ్యర్థి ఎదురుగా గడిలో టిక్ ✔ మార్క్ చేయండి.

నియోజకవర్గం పేరు	NDA కూటమి	YSRCP	కాంగ్రెస్	ఇతరులు
1. గుంటూరు ఈస్ట్				
2. గుంటూరు వెస్ట్				
3. తాడికొండ				
4. ప్రత్తిపాడు				
5. మంగళగిరి				
6. తెనాలి				
7. పొన్నూరు				
8. బాపట్ల				
9. రేపల్లె				
10. వేమూరు				
11. మాచర్ల				
12. గురజాల				
13. వినుకొండ				
14. చిలకలూరిపేట				
15. నరసరావుపేట				
16. పెదకూరపాడు				
17. సత్తెనపల్లి				
మొత్తం :				

కూపన్ పూర్తి చేసి వెంటనే ఈ దిగువ అడ్రస్‌కు పోస్టు ద్వారా గానీ, పర్సనల్‌గా గానీ పంపే ఏర్పాటు చేయండి

ఆంధ్రజ్యోతి కార్యాలయం : శివశంకరీ దేవాలయం దగ్గర, వెంగళాయపాలెం, గుంటూరు రూరల్ మండలం, గుంటూరు జిల్లా

పొన్నూరుకు.. విపత్తు

- ఫారాలు గల్లంతు.. తేలని పోలింగ్ శాతం
- ఎన్నికల ప్రక్రియలో ఆది నుంచీ గందరగోళమే
- జిల్లా అధికారులను చికాకు పెట్టిన ఎన్నికల యంత్రాంగం

గుంటూరు, మే 14(ఆంధ్రజ్యోతి): ఎన్నికల ప్రక్రియలో ఎంతో జాగ్రత్తగా ఉండాలి. ఉద్యోగులను, సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ఎక్కడా తేడా జరగకుండా అప్రమత్తంగా చూడాలి. అయితే గుంటూరు లోక్‌సభ పరిధిలోని పొన్నూరు నియోజకవర్గ ఎన్నికల అధికారులు ఎన్నికల సంఘానికి చికాకు తెప్పించారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. పొన్నూరు ఆర్వోగా విపత్తుల నిర్వహణ శాఖ డిప్యూటీ కలెక్టర్ అనంత లక్ష్మీకు మారిని నియమించారు. ఎన్నికల నిర్వహణలో అనుభవరాహిత్యం స్పష్టంగా కనిపించింది. ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పటి నుంచి కూడా ఇక్కడ పలు విషయాల్లో గందరగోళం నెలకొంది. పోస్టల్ బ్యాలెట్ సందర్భంగానే తీవ్ర గందరగోళం తలెత్తింది. ఆ సమయంలో ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఆర్వో లేకపోవడంతో ఓ దశలో ఆమెపై చర్యలకు కూడా సిఫార్సు చేయాలని అధికారులు భావించారు. ఎన్ని కల ప్రక్రియకు సంబంధించి ప్రతీ విషయంలో పొన్నూరు వెనుకనే ఉండేది. కనీసం పోలింగ్ సందర్భంగానైనా అధికారుల తీరు మారుతుందని ఆశించారు. అయితే ఎలాంటి మార్పు లేకపోవడంతో కేంద్రం నుంచి వచ్చిన పరిశీలకులు కూడా కొంతమేరకు అసంతృప్తికి గురైనట్లు తెలిసింది. పోలింగ్‌ని సకాలంలో పూర్తి చేయడంలో పొన్నూరు నియోజకవర్గంలోని అధికారులు విఫలమయ్యారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ డెయిరీలు, పలు ఫారాలు గల్లంతు కావడంతో పోలింగ్ శాతాన్ని ఒక కొలిక్కి తీసుకురావడంలోనూ జాప్యం జరిగింది. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ ఏకంగా చింతలపూడిలోని పోలింగ్ బూత్‌లోకి వెళ్లి తిష్ఠ వేసినా పట్టించుకోలేదు. వేజండ్లలో సోమవారం రాత్రి 11 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. సెక్టార్ల వారీగా వాహనాలను వేగవంతంగా రిసెప్షన్ సెంటర్‌కు తరలించ డంలో వైఫల్యం చెందారు. అన్ని నియోజకవర్గాల ఈవీఎంలు రూట్ల వారీగా ఆచార్య నాగార్జున విశ్వవిదాలయానికి చేరుకోగా పొన్నూరు వాహనాలు మాత్రం ఆలస్యంగా బయలుదేరాయి. అవి రిసెప్షన్ సెంటర్‌కు చేరుకునేసరికే మంగళవారం వేకువజామైంది. ఇక వాటిని స్ట్రాంగ్‌రూంకు చేర్చి సీలు వేసే సరికి మధ్యాహ్నం దాటింది.



బిల్డ్ అమరావతి అంటూ తుళ్లూరులో నినాదాలు చేస్తున్న రైతులు మహిళలు

ఐదేళ్లుగా పట్టిన గ్రహణం త్వరలో తొలగిపోతుంది

- 1610వ రోజుకు రైతుల ఆందోళనలు

తుళ్లూరు, మే 14: ఐదేళ్లుగా రాజధాని అమరావతి రైతులకు పట్టిన గ్రహణం వీడిపోబోతుందని 33వేల ఎకరాల భూములు ఇచ్చిన రైతులు అన్నారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు ధర్నా శిబిరాలు, ఇళ్ల వద్ద నుంచి చేస్తున్న ఆందోళనలు, నిరసన దీక్షలు మంగళవారం నాటికి 1610వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు. జూన్ 4న రాష్ట్రానికి పట్టిన మూడు ముక్కల దరిద్రం పోతుందన్నారు. విజనరి నాయకుడు రాబోతున్నారని స్పష్టం చేశారు. సీఎం జగన్‌రెడ్డి మూడు రాజధానుల వంచనకు ఐదేళ్లు కంటిమీద కునుకు లేకుండా పోయిందన్నారు. సోమవారం జరిగిన ఓటింగ్‌తో భరోసా వచ్చిందన్నారు. నియంతపాలన పోయి ప్రజాస్వామ్య పాలన వస్తుందన్నారు. రాష్ట్ర సంపదైన అమరావతి అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలిగించి బిల్డ్ అమ రావతి అంటూ నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాల్లో ఆందోళనలు కొనసాగాయి.

రాష్ట్ర వ్యాప్తంగా కనువిప్పు కలిగించిన సుధాకర్ స్పందన

- రాష్ట్ర ఎన్నికల సంఘం మాజీ కమిషనర్ నిమ్మగడ్డ



జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న సుధాకర్‌ని పరామర్శిస్తున్న నిమ్మగడ్డ రమేష్‌కుమార్

గుంటూరు, మే 14 (ఆంధ్రజ్యోతి): తెనాలి ఐతానగర్ ఓటరు సుధాకర్ పోలింగ్ సందర్భంగా వ్యవహరించిన తీరు రాష్ట్ర వ్యాప్తంగా కనువిప్పు కలిగించిందని రాష్ట్ర ఎన్నికల సంఘం మాజీ కమిషనర్ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆయన రిటైర్డు అదనపు ఎస్పీ కాళహస్తి సత్యనారాయణతో కలిసి జీజీహెచ్‌కి వచ్చి బాధితుడు గొట్టిముక్కల సుధాకర్‌ని పరామర్శించి ధైర్యం చెప్పా రు. ఈ సందర్భంగా రమేష్‌కుమార్ మాట్లాడుతూ ఆయన నిబద్ధత, వ్యవహరించిన తీరు చాలా ప్రశంసాయుతంగా ఉన్నది. ఒక వ్యక్తిని ఎవరైనా దుర్భాషలాడి చేయి చేసుకొన్నప్పుడు మౌనంగా ఉంటే అదే నిజమని నమ్ముతారు. ఆయన తిరిగి జవాబు చెప్పిన తీరు చాలా ప్రశంసాయుతంగా ఉన్నదని అన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధి అనే వాళ్లు స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు జరపాలి. అయితే ఎన్నికల వ్యవస్థ బాగా పని చేసింది. పోలీసులే ముందుగా స్పందించి చర్యలు తీసుకొని ఉంటే బావుండేది. చివరికి ఎన్నికల సంఘం ఎమ్మెల్యేని హౌస్ అరెస్టు చేయమని ఆదేశించిందన్నారు. ఈ కార్యక్రమంలో చార్టెర్డ్ అకౌంటెంట్ పీవీ మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు యువకుడి మృతి



పిడుగు పడిన ప్రదేశంలో నిర్జీవంగా పడి ఉన్న వినయ్‌కుమార్ ఇన్‌సెట్లో ఫైల్‌ఫొటో

అమరావతి, మే 14: గేదెలను మేపేందుకు పోలం వెళ్లిన యువకుడు మంగళవారం మధ్యాహ్నం పిడుగు బారినపడి అక్కడికక్కడే మృతిచెందిన ఘటన మండలంలోని ధరణికోట గ్రామంలో జరిగింది. వివరాలలోకి వెళితే.. గ్రామానికి చెందిన బలుసుపాటి పాండురంగారావు కుమారుడు వినయ్‌కుమార్(21) గేదెలను తొలుకుని పోలం వెళ్లాడు. మధ్యాహ్నం 3.30గంటల సమయంలో వర్షం పడటంతో సమీపంలోని చెట్టు వద్దకు వెళ్లాడు. ఇంతలో పిడుగు చెట్టుపై పడటంతో అక్కడే మృతి చెందాడు. సమీపంలో ఉన్న రైతులు గమనించి సమాచారాన్ని కుటుంబసభ్యులకు తెలియజేశారు. ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

కాసుని నమ్ముకుని రాజకీయాలు చేయొద్దు

- దివ్యాంగులపై కూడా దాడులకు పాల్పడటం సిగ్గుచేటు
- విలేకర్లతో ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు

దాచేపల్లి, మే 14: వైసీపీ అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డిని నమ్ముకొని దాడులకు పాల్పడుతున్నారు.. టీడీపీ కార్యకర్తల రక్తం కళ్లచూస్తున్నారు.. ఎట్టి పరిస్థితుల్లో కాసును నమ్ముకొని రాజకీయాలు చేయొద్దు... జూన్ 4వ తేదీన కాసు ఫోన్ స్విచ్ ఆఫ్ అవుతుంది.. వైసీపీ నేతలు పోలింగ్ సరళిని చూసి భయపడి టీడీపీ కార్యకర్తలపై దాడులకు పాల్పడి తమ రాక్షసత్వాన్ని బయట పెట్టుకుంటున్నారు అని గురజాల ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం దాచేపల్లి మండలం తంగెడ గ్రామంలో బాధితులను పరామర్శించేందుకు యరపతినేని శ్రీనివాసరావు వచ్చారు. దగ్ధమైన షాపులను, గాయపడిన వారిని సందర్శించి పరామర్శించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో యరపతినేని మాట్లాడుతూ ప్రజలు అధికారం ఇచ్చింది ఒకరినొకరు చంపుకోవడానికి కాదు.. ఆ విషయం ఈ వైసీపీ కుక్కలు అర్థం చేసుకోవడం లేదు. పోలీసులను అడ్డం పెట్టుకొని బెదిరింపులకు పాల్పడటం వంటి చర్యలతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. గత ఐదేళ్లలో గురజాల నియోజకవర్గంలో 11మందిని హత్యచేశారు. అందులో తంగెడ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు వున్నారు. తంగెడ గ్రామం సమస్యాత్మక గ్రామమని పోలీసులకు ముందే చెప్పాం.. పోలీసు వ్యవస్థ వైఫల్యంతో తంగెడలో వైసీపీ దాడులకు పాల్పడింది. కాసు మహేష్‌రెడ్డి అహంకార ధోరణితోనే వైసీపీ కార్యకర్తలు దాడులకు తెగబడుతున్నారు. మరీ ముఖ్యంగా దివ్యాంగులు మెకానిక్ షెడ్డు పెట్టుకొని జీవనం సాగిస్తుంటే వారి షాపులపై కూడా పెట్రోలు బాంబులు వేసి షాపులను దగ్ధం చేస్తారా.. ఉద్యోగులు, ఎన్నికల సిబ్బందిని భయాందోళనకు గురిచేస్తారా.. అని ప్రశ్నించారు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత నష్టపోయిన బాధితులందరికీ లక్షకు నాలుగు రూ.లక్షల చొప్పున ఎవరైతే దాడులకు పాల్పడ్డారో వారిచేతనే కట్టిస్తాను. దాడులకు పాల్పడిన ప్రతి వైసీపీ కార్యకర్త తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందే. ఎన్నాళ్లు మీ దౌర్జన్యాలు.. ఎన్నికల సరళి చూసిన తరువాత కూడా వైసీపీ నేతల్లో అహంకార ధోరణి తగ్గకపోవడం సరైంది కాదన్నారు. పద్ధతి మార్చుకోండి.. అంటూ యరపతినేని శ్రీనివాసరావు హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి ఓట్లు వేశామనే.. మాపై దాడులు చేశారయ్యా!

నాకు ఓటు వచ్చినప్పటి నుంచి ఈ రోజు వరకు కూడా జరిగిన ప్రతి ఎన్నికల్లో సైకిల్‌కే ఓటు వేశాను. అది మనసులో పెట్టుకొని వైసీపీ కార్యకర్తలు నాకు అన్నం పెడుతున్న నా మెకానిక్ షెడ్డుపై పెట్రోలు బాంబులు వేసి దగ్ధంచేశారు. నేను దివ్యాంగుడినైనా మెకానిక్ షెడ్డులో పనిచేసుకుంటూ నా కుటుంబాన్ని పోషించుకుంటున్నాను. నా కుటుంబానికి అండగా వున్న నా మెకానిక్ షెడ్డు దగ్ధమైంది. నేను ఎలా బతకాలి.. అంటూ దివ్యాంగుడు షేక్ నబీ సాహెబ్ బాధితులను పరామర్శించడానికి వచ్చిన ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావుకు వివరిస్తూ ఆవేదన వ్యక్తం చేశాడు. మరో దివ్యాంగుడు షేక్ తండా జాన్‌పీరా కూడా మాట్లాడుతూ నేను టీడీపీ కార్యకర్తగా చురుగ్గా వున్నానని, మమ్మల్ని ఈ రకమైన కష్టాలకు గురిచేశారని తెలిపాడు. దివ్యాంగులు వందల మంది కార్యకర్తల మధ్య యరపతినేనితో జరిగిన నష్టాన్ని వివరిస్తూ కన్నీటి పర్యంతం కావడంతో వారి కుటుంబసభ్యులు బోరున విలపించారు. యరపతినేని తక్షణ సాయంగా షేక్ నబీసాహెబ్‌కు రూ.లక్ష, తండా జాన్‌పీరాకు రూ.50వేలు, షేక్ రంజాన్‌వలి అనే మరో మెకానిక్ షెడ్డు యువకుడికి రూ.50వేలు అందజేశారు. గ్రామంలో సోమవారం రాత్రి వైసీపీ బాంబు దాడులతో గాయపడిన వారిలో షేక్ చింతపల్లి లాల్‌జాన్‌బాష, తాటిమట్ల ప్రసాద్, చింతకింది జానీబాష, చింతపల్లి షేక్ హుస్సేన్, మాదినపాడు జాని, జంగమహేశ్వర ఖాశింసైదా, పీర్ అహ్మద్‌గారి హుస్సేన్, తుమ్మల నారాయణ, తోట వెంకట్రామయ్య, చింతపల్లి జాన్ అహ్మద్, బట్టువారిపల్లె నబీ రసూల్, బట్టువారిపల్లె ఖాశింసైదాలు వున్నారు. దగ్ధమైన షాపుల విలువ రూ.20లక్షలు వరకు వుండగా దగ్ధమైన 15 బైక్‌ల విలువ మరో రూ.30లక్షల వరకు వుంటుందని, రూ.50లక్షలకు పైగా ఆస్తి దగ్ధమైందని స్థానికులు యరపతినేనికి వివరించారు.



వైసీపీ నేతల దాడుల్లో దగ్ధమైన ద్విచక్ర వాహనాలను పరిశీలిస్తున్న యరపతినేని శ్రీనివాసరావు తదితరులు



తంగెడలో వైసీపీ దాడులతో మెకానిక్ షెడ్డు కాలిపోయిన దివ్యాంగుడు షేక్ నబీ సాహెబ్ మోతాదుకు ఆర్థిక సాయం చేస్తున్న యరపతినేని శ్రీనివాసరావు



తంగెడలో వైసీపీ నేతల దుశ్చర్యలను యరపతినేని శ్రీనివాసరావుకు వివరిస్తున్న ముస్లిం మహిళలు తదితరులు

ప్రాణభయంతో కొట్టుమిట్టాడిన ఎన్నికల సిబ్బంది

సాయంత్రం 5.45 నిమిషాల వరకు ప్రశాంతంగా కొనసాగిన పోలింగ్ ఆ తరువాత బాంబులు, రాళ్లు, కర్రలతో వైసీపీ కార్యకర్తలు దాడులకు తెగబడ్డారు. తంగెడ గ్రామంలోని మెయిన్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న పోలింగ్ కేంద్రానికి వెళ్లి గడ్డపలు గులతో మెయిన్‌గేటును పగులగొట్టే ప్రయత్నం చేశారు. ఇదే తరుణంలో పోలింగ్‌కేంద్రంపై పెట్రోలు బాంబులు కూడా పడ్డాయి. దూర ప్రాంతాల నుంచి వచ్చిన ఎన్నికల సిబ్బంది ప్రాణభయంతో కొట్టుమిట్టాడారు.

దాడులు దుర్మార్గం

- క్యూలో ఉన్న ఓటర్లపై రాళ్ళు వేయడం దారుణం
- టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్



మాట్లాడుతున్న పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రత్తిపాటి పుల్లారావు, జూలకంటి బ్రహ్మారెడ్డి, జీవీ ఆంజనేయులు, డాక్టర్ చదలవాడ అరవిందబాబు, భాష్యం ప్రవీణ్ తదితరులు

నరసరావుపేట టౌన్, మే 14: జిల్లాలో దాదాపు అన్ని ని యోజకవర్గాలలో క్యూలో ఉన్న ఓటర్లపై రాళ్ళువేయడం దుర్మా ర్గమైన చర్యని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. మంగళవారం నరసరావుపేటలోని టీడీపీ ప ల్నాడు జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం కొమ్మాల పాటి మాట్లాడుతూ దాడులకు పాల్పడిన గూండాల మీద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. రిగ్గింగ్‌కు పాల్పడిన చోటు రీపోలింగ్ చేయాలని కోరారు. పల్నాడు జిల్లాలో అన్ని ని యోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులు గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

పోలీస్ సిబ్బందిని తక్కువ పెట్టారు..

పల్నాడులో సున్నితమై పోలింగ్ స్టేషన్లు అని చెప్పిన చోట పోలీస్ సిబ్బందిని తక్కువ పెట్టారని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. దొండపాడులో రిగ్గింగ్ జరుగుతుంటే వెళ్ళితే కాన్వాయ్ మీద రాళ్లదాడి చేశారని, పోలీస్ చేతిలో నుంచి లాఠీ తీసుకొని కారు పగలగొట్టాలని చూస్తుంటే కనీసం స్పందించలేదన్నారు. ఉన్నతాధికారులు ఎంత ప్రయత్నించినా కిందిస్థాయిలో ఎస్ఐలు, సీఐలు పూర్తిగా వదిలే యడం జరిగిందన్నారు. మరీ 11, 12గంటల నుంచి సీఐలు, ఎస్ఐలు, డీఎస్పీలు ఫోన్లు ఆన్సర్ చేయడం మానేశారన్నారు. టీడీపీ అనుకూ లం గా ఉన్నచోట ఎక్కువగా, వైసీపీకి అనుకులంగా ఉన్నచోట తక్కువ పోలీస్ ఫోర్స్ పెట్టారని ఆరోపించారు. మాచర్ల, నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, డాక్టర్ చదలవాడ అరవిందబా బు వాహనాల మీద దాడి చేశారన్నారు. సబ్‌కలెక్టర్ ముందే ఎంపీ వాహనంపై దాడిచేయడం దురదృష్టకరం అన్నారు. దీనిని ఈసీకి ఫిర్యా దు చేస్తామని, అయినా పెద్దఎత్తున ప్రజలు అందరూ వచ్చి ఓటు వేశా రని, ఓటువేసిన ప్రతిఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు.

గూండాయిజాన్ని సహించేది లేదు..

ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు సూచనల మీద ఎంత సమన్వయం పాటించినా అన్ని దాడులు టీడీపీ మీదే జరిగాయని, తామే నష్ట పోయామని మాచర్ల ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. కానీ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారన్నారు. రాబోయేది తెలుగుదేశం పార్టీ, సంస్కరణలు తీసుకువస్తామని, ఇక్కడ ప్రజాస్వామ్యాన్ని కాపాడతాం అన్నారు. రౌడీయిజం, గూండాయిజంను ఎట్టి పరిస్థితిలో సహించే ప్రసక్తేలేదని అన్నారు. ప్రజలు స్వేచ్ఛగా రాష్ట్రంలో బతకాలని, బానిసత్వం నుంచి విముక్తి కలగాలని, అది చంద్రబాబునాయుడు అభిమతం అన్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా కేసులు నమోదుచేసి దాడులకు పాల్పడిన వాళ్లను శిక్షించాలన్నారు. నిన్నటి పోలింగ్ శాతమే టీడీపీ విజయానికి సంకేతమన్నారు.

ఓటమి భయంతో దాడులకు పాల్పడ్డారు

ఓటమి భయంతో వైసీపీ పథకం ప్రకారం ముఖ్యమంత్రి ఆదేశాలమేరకు ఓటింగ్ శాతం తగ్గించాలని దాడులకు పాల్పడ్డారని మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. రూపెనగుంట్ల, దేచవరం, చీమలమర్రి, గుళ్లపల్లి, మాదల, దూళిపాళ, తొండేపి, చాగంటివారిపాలెం, లంకల కూరపాడు అనేక గ్రామాల్లో దాడుల చేశారన్నారు. ఓటింగ్ శాతం తగ్గించాలని వైసీపీ ఎన్ని ప్రయత్నాలు చేసినా కార్యకర్తలు, ఓటర్లు అరాచకాలకు ఎదురు నిలబడి పోలింగ్ చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అరాచక ప్రభుత్వం ఇక పోయిందని, ఇక లేదని, జగన్‌మోహన్‌రెడ్డి ఇంటికి వెళ్తాడా, జైలుకు వెళ్తాడా అనేది కాలమే నిర్ణయిస్తుందన్నారు.

ఓటింగ్ శాతం తగ్గించడానికి కుట్ర చేశారు

ఓటింగ్ శాతం తగ్గించడానికి, ఈవీఎం మిషన్లు నెమ్మదిగా నడిచేందుకు కుట్ర చేశారని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు అనుమానం వ్యక్తం చేశారు. ఓటమి భయం లేకపోతే గ్రామాల్లో రాళ్ళ కుప్పలతో ఎందుకు ఉన్నారని ఆయన ప్రశ్నించారు. వైసీపీ క్యాడర్ చిలకలూరిపేట నియోజకవర్గం కావూరి దళిత కాలనీలో బూత్ వద్ద రాళ్ళ, కర్రలు పెట్టుకొని దాడులు చేశారన్నారు. అదే విధంగా గురజపోలు, బుక్కాపురం, సాతులూరు తదితర గ్రామాల్లో దౌర్జన్యాలు చేయడానికి సిద్ధ పడ్డారన్నారు. ఏదేమైన కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, పెదకూరపాడు అభ్యర్థి భాష్యం ప్రవీణ్, నరసరావుపేట టీడీపీ అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, తదితరులు పాల్గొన్నారు.

రౌడీషీటర్ దారుణ హత్య

- తలను వేరుచేసిన దుండగులు
- పాత కక్షల నేపథ్యంలో ఘటన



యరగళ్ళ సుబ్బారావు (ఫైల్)

రేపల్లె, మే 14: రౌడీషీటర్ దారుణ హత్యకు గురైన ఘటన 18వ వార్డులో జగనన్న కాలనీ శివారు ప్రాంతంలో మంగళవారం సాయంత్రం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుడ్డికాయ లంకకు చెందిన రౌడీషీటర్ యరగళ్ళ సుబ్బారావు(42) మట్టి తోలే పనులు చేస్తూ ఇసుకపల్లిలో సాయిబాబా గుడి వద్ద నివాసం ఉంటున్నాడు. భార్య శివపార్వతి వినుకొండలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తోంది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. సుబ్బారావు గతంలో రెండు హత్యకేసుల్లో ముద్దాయిగా ఉన్నారు. ఒకటి గరువులోడ్డు సమీపంలో రౌడీషీటర్ రాయల శివ, రెండవది మాచర్లలో రౌడీషీటర్ ప్రేమ్‌కుమార్ హత్య కేసుల్లో ముద్దాయిగా ఉన్నారు. ప్రేమ్‌కుమార్ అనుచరుడైన డీజే ప్రకాష్, విశ్వనాథపల్లి ప్రసాద్ అనే ఇద్దరు హత్య చేశారని గుడ్డికాయలంకకు చెందిన ప్రత్యక్ష సాక్షి యరగళ్ళ గోపి తెలిపారు. సుబ్బారావు మిత్రులతో కలిసి మద్యం సేవిస్తుండగా హత్య జరిగింది. కత్తులతో విచక్షణారహితంగా నరికి తలను తీసుకుని వెళ్ళిపోయారని తెలిపారు. ఘటన స్థలానికి డీఎస్పీ మురళీకృష్ణ, పట్టణ సీఐ నజీర్‌బేగ్‌లు చేరుకుని సుబ్బారావు మృతదేహాన్ని పరిశీలించారు. ప్రత్యక్ష సాక్షిగా ఉన్న యరగళ్ళ గోపిని సంఘటన ఏవిధంగా జరిగింది అనే అంశంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.40 • నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	155, 164,175
చికెన్ విత్ స్కిన్	300.00
చికెన్ స్కిన్ లెస్	310.00

పవర్.. పీక్

- అన్ని ఫీడర్లపై పెరుగుతున్న విద్యుత్ భారం
- ఈనెలలో రికార్డు స్థాయిలో 22.456 ఎంయూలకు చేరిన డిమాండ్
- రోజువారీ కోటాకు మించి వినియోగం
- లోడింగ్‌తో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు

గుంటూరు, మే14: వేసవిలో ఎండలు ఏవిధంగా మండుతున్నాయో... అదే స్థాయిలో విద్యుత్ డిమాండ్ అంతకంతకు పెరుగుతోంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో విద్యుత్ వినియోగం భారీస్థాయిలో పెరగటం విద్యుత్ శాఖ వర్గాల్లోనూ టెన్షన్ పుట్టిస్తోంది. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది రెండు మిలియన్ యూనిట్లకు పైనే వినియోగం పెరిగినట్లు అధికారుల గణాంకాలు తెలియజేస్తున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని గుంటూరు సర్కిల్, సీఆర్‌డీయే సర్కిల్ పరిధిలోను గత ఏడాది విద్యుత్ వినియోగానికి పోల్చితే ఈ ఏడాది గణనీయంగా పెరిగింది. మండుతున్న ఎండలతో పాటు ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరి బిక్కిరవుతున్నారు. ఎండల నుంచి ఉపశమనం కోసం ఎయిర్ కండీషనర్‌లు, ఎయిర్ కూలర్లతో పాటు కనీసం ఫ్యాన్ లేకుండా ఉండలేని పరిస్థితి నెలకొంది. ఉదయం పది గంటల నుంచే విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోంది. ఈనెల 3వ తేదీన రికార్డు స్థాయిలో 22.456 మిలియన్ యూనిట్ల డిమాండ్‌కు చేరినట్లు అధికారులు తెలిపారు. కాగా రోజువారీ కోటా 18.26 మిలియన్ యూనిట్లు అది ఉండగా గణనీయంగా పెరుగుతోంది. గత నెలలో రోజువారీ కోటా 17.996 మిలియన్ యూనిట్లు ఉండగా 20.758 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం పెరిగినట్లు రికార్డులు తెలియజేస్తున్నాయి. ఇదే గత ఏడాదిలో మే 18న 21.854 మిలియన్ యూనిట్లు రికార్డు స్థాయిలో నమోదైంది. రికార్డుస్థాయిలో విద్యుత్ డిమాండ్ పెరగటంతో అన్ని ఫీడర్లపై భారం పడుతోంది.

డిమాండ్ పెరగడంతో సాంకేతిక అంతరాయాలు

లోడ్‌కు అదనంగా విద్యుత్ డిమాండ్ పెరగటంతో జిల్లాలో అనేక ప్రాంతాల్లో ఇటీవల సాంకేతిక లోపాలతో అంతరాయాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా గృహ విద్యుత్ సరఫరాకు లోడ్‌కు అనుగుణంగా 100 కేవీ, 160 కేవీ, 250 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తుంటారు. లోడ్ పెరగటంతో ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఫీజ్‌లు కాలిపోవటం, వైర్లు దగ్ధంకావటం వంటి ఘటనలు ఇటీవల పెరుగుతున్నాయి. దాంతో అర్ధరాత్రులు, మధ్యాహ్నం అనే తేడా లేకుండా ఒక్కసారిగా విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. అదే సమయంలో ఆపరేషన్ సిబ్బంది ఉరుకులు, పరుగులు పెట్టాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. ప్రణాళికాబద్ధంగా లోడ్‌కు అనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తే విద్యుత్ అంతరాయాలు నివారించవచ్చని సిబ్బందే చెబుతున్నారు.



ఎస్ఈ మురళీకృష్ణయాదవ్

నిరంతర విద్యుత్ సరఫరాకు పకడ్బందీ ఏర్పాట్లు

- గుంటూరు సర్కిల్ ఆపరేషన్ ఎస్ఈ ఆవుల మురళీకృష్ణయాదవ్

గుంటూరు సర్కిల్ వ్యాప్తంగా నిరంతర విద్యుత్ సరఫరా కోసం ఇప్పటికే పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశాం. డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా పూర్తిస్థాయిలో ఉంది. అడపాదడపా సాంకేతిక లోపాలతో అంతరాయాలే తప్ప విద్యుత్ కోతలనే ప్రశ్నే లేదు. అవసరమైన సామాగ్రిని కూడా అందుబాటులో ఉంచాం. అంతరాయాలను నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

మాదల శకుంతల అంత్యక్రియలు పూర్తి



ప్రత్యేక వాహనంలో భౌతికకాయం అంతిమయాత్ర, ఇన్‌సెట్లో శకుంతల (ఫైల్)

గుంటూరు, మే 14: జనచైతన్య గ్రూపు సంస్థల డైరక్టర్ మాదల శకుంతల అంత్యక్రియలు మంగళవారం గుంటూరు స్తంభాల గరువులోని మహా ప్రస్థానంలో పూర్తయ్యాయి. ఈ సందర్భంగా గుంటూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు పశ్చిమ టీడీపీ అభ్యర్థి గళ్ళా మాధవి, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే ఎండీ ముస్తఫా, మాజీ మంత్రులు నక్కా ఆనందబాబు, ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, కంభంపాటి నాగేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ మద్దినేని గోపాలకృష్ణ, పయినీర్ గ్రూపు సంస్థల ఛైర్మన్ చుక్కపల్లి రమేష్, భారతీయ ఆధ్యాత్మిక సంస్థ వ్యవస్థాపకులు బొల్లేపల్లి సత్యనారాయణ, శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థాన కమిటీ ఆర్గనైజర్లు సీహెచ్ మస్తానయ్య, నూతలపాటి తిరుపతయ్య, దాసరి హనుమంతరావు, అనేకమంది ప్రముఖులు రాజేంద్రనగర్‌లోని స్వగృహంలో మాదల శకుంతల భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తనయుడు మాదల రత్నగిరిబాబు మాట్లాడుతూ తన తల్లి శకుంతల ఎంతో కష్టపడి పెద్దచేశారని, జన చైతన్య గ్రూపు సంస్థలను ఎంతగానో అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. తనయుడు, జనచైతన్య గ్రూపు సంస్థల ఛైర్మన్ మాదల సుధాకర్‌బాబు మాట్లాడుతూ తమ తల్లి శకుంతల లేని లోటు ఎన్నటికీ తీర్చలేనిదని, ఆమె ఆదేశానుసారం అనేక సంస్థలకు, వ్యక్తులకు, దేవాలయాలకు, ధార్మిక సంస్థలకు ఆర్థిక సహకారాలు అందించామని తెలిపారు. భవిష్యత్తులో ఆమె ఆశయాలను, ఆలోచనా విధానాన్ని ముందుకు తీసుకెళతామన్నారు.

ఎమ్మెల్యేపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

● కనపర్తి శ్రీనివాసరావు



బాధితుడిని పరామర్శిస్తున్న కనపర్తి శ్రీనివాసరావు, కోటేశ్వరరావు

గుంటూరు, మే 14(ఆంధ్రజ్యోతి): తెనాలికి చెందిన ఓటరు సుధాకర్‌పై విచక్షణా రహితంగా దాడిచేసి తీవ్రంగా గాయపరచిన ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, అతని అనుచరులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడిని మంగళవారం ఆయన పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే గంజాయిమూకతో మూకుమ్మడిగా పోలింగ్‌బూతులోకి ప్రవేశించటమేకాక అదేమని ప్రశ్నించిన ఓటరుపై దాడికి పాల్పడడం అత్యంత అమానుషమని అన్నారు. ఎంతో మంది ప్రముఖులు గంటల తరబడి క్యూలో నిలబడి ఓటు వేస్తుంటే, అవినీతి ఎమ్మెల్యే అన్నాబత్తునికి ఉన్న ప్రత్యేకతేమిటో అర్థం కావట్లేదన్నారు. పోలీసుల సమక్షంలోనే దాడికి పాల్పడిన నిందితులను వదిలేసి, బాధితుడిని నాలుగు గంటలపాటు పోలీసుస్టేషన్లోనే నిర్బంధించటమేమిటని ప్రశ్నించారు. ఆకురౌడీలుగా పేరుగాంచిన ఎమ్మెల్యేలు వల్లభనేని వంశీ, కొడాలి నాని, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, కాసు మహేష్‌రెడ్డి లాంటివారంతా ఓటమి భయంతో పిచ్చిపట్టినట్లు ప్రవర్తించారని కనపర్తి అన్నారు. బాధితుడిని పరామర్శించిన వారిలో కార్పొరేటర్ కొమ్మినేని కోటేశ్వరరావు తదితరులు వున్నారు.

కూటమి విజయం కోసం బారులు తీరిన ఓటర్లు

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర కుమార్

గుంటూరు సిటీ, మే 14 : ఆంధ్రప్రదేశ్‌లో కూటమికి ప్రజలు పట్టం కడుతున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర కుమార్ అన్నారు. కూటమిని గెలిపించేందుకు ఓటర్లు బారులు తీరారని ఆయన అన్నారు. పోలింగ్ జరిగిన తీరుపై ఆయన మంగళవారం గుంటూరులో విలేకరుల సమావేశం నిర్వహించారు. కేంద్రంలో మరోసారి మోదీ ప్రధానమంత్రి అవుతారు అనటంలో ఏ మాత్రం సందేహం లేదని నరేంద్ర కుమార్ అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు సీఎం అవుతారని అన్నారు. నరేంద్ర మోడీ వల్లనే ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పోలవరానికి ఇప్పటికి డబ్బులు ఇస్తుందని, అమరావతి రాజధానికి కట్టుబడి ఉందని అన్నారు. మంగళగిరిలో కేంద్రం నిర్మించిన ఎయిమ్స్ హాస్పిటల్ కూడా ఈ రోజున ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పార్లమెంట్‌కు పోటీ చేసిన పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు ప్రజలకి ఎంతో దగ్గరయ్యారని వనమా అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యకదర్శి చరక కుమార్ గౌడ్, ఉపాధ్యక్షుడు తులసి యోగేష్, పెరుమాళ్ళ అనంత పద్మనాభం, మంత్రి సుగుణ, పొన్నూరు అసెంబ్లీ కన్వీనర్ వరికూటి వీర సుధాకర్, మండల అధ్యక్షులు పెమ్మరాజు సుధాకర్, సురేష్ జైన్, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ చైతన్య, జిల్లా కార్యవర్గ సభ్యులు రమాదేవి పాల్గొన్నారు.

భారతీయ సాహిత్యంలో మాతృమూర్తికి విశిష్ట స్థానం

గుంటూరు(తూర్పు), మే 14: ప్రాచీన భారతీయ సాహిత్యం నుంచి నేటి వరకు కవులు తమ కావ్యాలలో మాతృమూర్తికి విశిష్ట స్థానం కల్పించారని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ బీరం సుందరరావు అన్నారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై గుళ్ళపల్లి సుబ్బారావు సేవా సంస్థ సౌజన్యంతో రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ మాతృదినోత్సవ కార్యక్రమం జరిగింది. సభకు సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ తూనుగుంట్ల రాధాభాయ్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ బీరం సుందరరావు ప్రసంగిస్తూ మన సంస్కృతిలో మాతృమూర్తికి విశిష్ట స్థానం ఉందన్నారు. అందుకే మనం మాతృదేవోభవ అని ముందుగా తల్లికి ప్రణవిల్లుతామన్నారు. సభలో సంస్థ కార్యదర్శి, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వి.నాగ రాజ్యలక్ష్మి, మంజుల తదితరులు ప్రసంగించారు. తొలుత ఆలయ కమిటీ అధ్యక్షుడు సీహెచ్ మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గుళ్ళపల్లి సేవాసంస్థ నిర్వాహకులు గుళ్ళపల్లి రాఘవేంద్రరావు అతిథులను ఘనంగా సత్కరించారు.



మాట్లాడుతున్న డాక్టర్ బీరం సుందరరావు, పాల్గొన్న మహిళా విభాగపు సభ్యులు

తాడిశెట్టి మురళికి ఘన సత్కారం



తాడిశెట్టి మురళిని సత్కరిస్తున్న వెచ్చా కృష్ణమూర్తి తదితరులు

గుంటూరు(తూర్పు), మే 14 : టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి తాడిశెట్టి మురళి మోహన్‌ను జిల్లా ఆర్య వైశ్య సంఘాల నాయకుడు వెచ్చా కృష్ణమూర్తి ఘనంగా సత్కరించారు. స్థానిక పట్టాభిపురంలో జరిగిన కార్యక్రమంలో నగరానికి చెందిన ఆర్యవైశ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు. అనంతరం తాడిశెట్టి మురళి మోహన్ మాట్లాడుతూ ఎన్డీఏ అధికారంలోకి రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో బూర్ల రామాంజనేయులు గెలవబోతున్నారని స్పష్టం చేశారు. వెచ్చా కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రత్తిపాడులో టీడీపీని పటిష్టపరచడానికి తాడిశెట్టి మురళి కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మిట్టపల్లి రాజు, చిట్టిప్రోలు రఘు, సాయిరామ్, గోరంట్ల మాజీ సర్పంచ్ యర్రంశెట్టి వేణు పాల్గొన్నారు.



కొల్లి అనిల్‌ను పరామర్శిస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్

కొల్లి అనిల్‌ను పరామర్శించిన పెమ్మసాని, మాధవి

గుంటూరు, మే 14(ఆంధ్రజ్యోతి): గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని లిటిల్ ఫ్లవర్స్ స్కూలులో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ వద్ద జరిగిన ఘర్షణలో గాయపడ్డ టీడీపీ నగర కార్యనిర్వాహక కార్యదర్శి కొల్లి అనిల్‌ను టీడీపీ గుంటూరు పార్లమెంటు అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి గల్లా మాధవి మంగళవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని భరోసా ఇచ్చారు. ఎన్ని అక్రమాలు, అరాచకాలు చేసినా ప్రజా తీర్పు తమ వైపేనని ధీమా వ్యక్తం చేశారు. అరాచకాలు, దౌర్జన్యాలతో టీడీపీ కార్యకర్తలను భయపెట్టలేరని తేల్చి చెప్పారు.



కొల్లి అనిల్‌ను పరామర్శిస్తున్న గల్లా మాధవి

పక్కరాష్ట్ర గూండాలతో పిన్నెల్లి దౌర్జన్యకాండ

● మాజీ మంత్రి నక్కా ఆనందబాబు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆనందబాబు, పాల్గొన్న టీడీపీ నేతలు

గుంటూరు, మే 14(ఆంధ్రజ్యోతి): పక్క రాష్ట్రం నుంచి గూండాలను పిలిపించి మాచర్లలో పిన్నెల్లి సోదరులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గం అంతా భయానక వాతావరణం నెలకొని వుందని, మాచర్లలో పిన్నెల్లి సోదరులు పక్క రాష్ట్రం నుంచి గూండాలను పిలిపించి దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. పోలీసులకు పక్కాగా సమాచారం ఇచ్చినా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శించారు. కారంపూడి దాడులపై పల్నాడు ఎస్పీకి ముందుగానే సమాచారం ఇచ్చినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కారణంగానే మూడు గంటల పాటు కారంపూడిలో వైసీపీ మూకలు విధ్వంసం సృష్టించాయన్నారు. కారంపూడి తర్వాత దుర్గి మండలంలో దాడులు చేశారని, కనపడిన వారందరిపై దాడులు చేస్తున్నారని, షాపులు, ఇళ్ళు ధ్వంసం చేస్తున్నారని చెప్పారు. పిన్నెల్లి సోదరులు సమాజంలో తిరగటానికి అనర్హులని, జగన్‌రెడ్డి ఇలాంటి అరాచకవాదుల్ని ప్రోత్సహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు ఇప్పటికీ అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారని, పిన్నెల్లి సోదరులను ఎందుకు కట్టడి చేయటం లేదని విమర్శించారు. వారిని గృహ నిర్బంధం చేసి ఫోన్లు స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. మాచర్లలో అరాచకం రాజ్యమేలుతోందని, మాచర్ల టీడీపీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డిపై వైసీపీ దాడి చేసే అవకాశం ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం ఆధీనంలో ఏపీ పోలీసులు ఎందుకు పని చేయటం లేదని ఆయన నిలదీశారు. పోలీసులు ఇంకా వైసీపీ మత్తులోనే ఉన్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో టీడీపీ నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు చిట్టాబత్తిన చిట్టిబాబు, కనపర్తి శ్రీనివాసరావు, మద్దిరాల ఇమ్మానుయేల్, కసుకుర్తి హనుమంతరావు, కార్పొరేటర్ వేములపల్లి శ్రీరాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి టీబీ నివారణకు బీసీజీ వ్యాక్సినేషన్!

● ఆరు కేటగిరిల్లో హైరిస్క్‌గ్రూపులకు

● మూడు నెలల పాటు స్పెషల్ డ్రైవ్

గుంటూరు (మెడికల్) మే 14 : దేశంలో 2025 నాటికి క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్ర వైద్య ఆరోగ్య మంత్రిత్వ శాఖ చేపట్టిన బృహత్తర కార్యక్రమంలో భాగంగా మే 16వ తేదీ నుంచి జిల్లావ్యాప్తంగా టీబీ నివారణకు అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారు. సాధారణంగా అప్పుడే జన్మించిన శిశువులకు క్షయ నివారణకు బీసీజీ టీకా ఇవ్వడం పరిపాటి. అయితే తొలిసారిగా పెద్ద వారికి కూడా టీబీ నివారణ కోసం బీసీజీ వ్యాక్సినేషన్ ప్రారంభించడం రాష్ట్రంలో ఇదే మొదటిసారి. తొలి దశలో గుంటూరు, పల్నాడుతో సహా మొత్తం 12 జిల్లాల్లో ఈ నెల 16 నుంచి ఈ ప్రత్యేక వ్యాక్సినేషన్ శిబిరం ప్రారంభిస్తున్నారు. జిల్లా క్షయ నియంత్రణ శాఖ అధికారి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సంయుక్తంగా ఈ కార్యక్రమం అమలు చేస్తారు. క్షేత్రస్థాయిలో ఏఎన్ఎం, ఆశా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, టీబీ ఛాంపియన్లు (క్షయ బారిన పడి పూర్తిగా కోలుకున్న వారు) తమ వంతు సహకారం అందిస్తారు. జిల్లా క్షయ నియంత్రణ కార్యాలయం పర్యవేక్షణలో..మొత్తం మూడు నెలల వ్యవధిలో స్పెషల్ డ్రైవ్‌గా ఆరు కేటగిరిల్లో హైరిస్క్ సమూహాలకు బీసీజీ వ్యాక్సినేషన్ పూర్తి చేస్తారు. మధుమేహ వ్యాధిగ్రస్తులు, ధూమపానం అలవాటు ఉన్న వారు, 60 ఏళ్ళ పైబడిన వృద్ధులు, ఐదేళ్ల కిందట క్షయ మందులు వాడి వ్యాధిని తగ్గించుకున్న వారు, 2021లో టీబీ మందులు వాడిన రోగులకు సంబంధించిన కాంటాక్ట్స్, బాడీ మాస్క్ ఇండెక్స్ 18 కేజీఎస్ కంటే తక్కువగా ఉన్న వారికి బీసీజీ వ్యాక్సినేషన్ చేస్తారు. ఈ కార్యక్రమం పర్యవేక్షించి విజయవంతం చేసేందుకు జిల్లా నోడల్ అధికారిని కూడా నియమించారు.

నిడుముక్కల, లాం గ్రామాల్లో పోలీస్ పికెటింగ్



నిడుముక్కలలో లా అండ ఆర్డర్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావుకు వివరాలు తెలియజేస్తున్న స్థానిక పోలీసులు

తాడికొండ, మే 14: ఎన్నికల నేపథ్యంలో తాడికొండ మండలంలోని నిడుముక్కల, లాం గ్రామాల్లో టీడీపీ, వైసీపీ శ్రేణుల మధ్య ఘర్షణలు జరగడంతో పోలీసులు పికెటింగ్‌ను ఏర్పాటు చేశారు. నిడుముక్కల గ్రామంలో పోలింగ్ అనంతరం టీడీపీ శ్రేణులు ఇళ్లపై వైసీపీ శ్రేణులు రాళ్ళు, కర్రలతో దాడులు చేశారు. దీంతో గ్రామంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. దీంతో పోలీస్ బెటాలియన్ రప్పించి ఇరువర్గాల వారికి నచ్చజెప్పి పంపించివేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ ముందస్తుగా మూడు చోట్లు పికెటింగ్ ఏర్పాటు చేశారు. లా అండ్ ఆర్డర్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు నిడుముక్కల గ్రామాన్ని సందర్శించి పరిస్థితి సమీక్షించారు. ఘర్షణలకు గల కారణాలను విచారణ చేపట్టారు. సుమారు 70 మంది పోలీసులను రంగంలోకి దించి పర్యవేక్షిస్తున్నారు. అంతేకాకుండా లాం గ్రామంలో పోలింగ్ సమయంలో చెదురుమదురు సంఘటనలు జరటంతో టీడీపీ, వైసీపీ శ్రేణుల మధ్య వివాదం జరిగింది. సమస్యాత్మక గ్రామమైన లాంలో ఎలాంటి ఘటనలు జరగకుండా ముందస్తుగా పోలీస్ పికెటింగ్‌ను ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు.

మంగళగిరిలో స్వల్పంగా పెరిగిన పోలింగ్ శాతం

● మొత్తం 85.74 శాతం పోలింగ్ నమోదు

● ఓటు వేసిన వారిలో పురుషులే అధికం

● 2019లో 85.07 శాతం పోలింగ్ నమోదు

మంగళగిరి సిటీ, మే 14: మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో పోలింగ్ శాతం గతంలో కంటే స్వల్పంగా పెరిగింది. మహిళలకంటే పురుషులే ఎక్కువ మంది ఓటు హక్కు వినియోగించుకోవడం విశేషం. సోమవారం సాయంత్రం 6 గంటలకు పోలింగ్ సమయం ముగిసిన తరువాత క్యూలైన్లలో ఉన్న వారికి మాత్రమే ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు. ఓటింగ్ ప్రక్రియలో ఈవీఎంల పనితీరు మందగించడంతో సోమవారం అర్ధరాత్రి వరకు పోలింగ్ కొనసాగింది. దీంతో పోలింగ్‌శాతంపై మంగళవారం సాయంత్రానికి క్లారిటీ వచ్చింది. మంగళగిరిలో సోమవారం ఉదయం నుంచి ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. ఈవీఎంల పనితీరులో తీవ్ర జాప్యం చోటుచేసుకున్నా గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి ఓటు హక్కు వినియోగించుకున్నారు. గతంలో కంటే ఎక్కువ శాతం ఓట్లు నమోదవుతాయని అంచనా వేశారు. ఆ అంచనాలను నిజం చేస్తూ గతంలో కంటే ఓట్ల శాతం స్వల్పంగా పెరిగింది. ఈ వివరాలను మంగళగిరి ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజకుమారి మంగళవారం సాయంత్రం అధికారికంగా వెల్లడించారు. మంగళగిరిలో మొత్తం ఓటర్లు 2,92,432 కాగా, 2,50,742 ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ శాతం 85.74 శాతంగా నమోదైంది. వీరిలో పురుష ఓటర్లు మొత్తం 1,40,660 వుండగా 1,21,038 మం ది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మహిళా ఓటర్లు 1,51,759 మంది వుండగా 1,29,697 మంది ఓటు హక్కు వినియోగిం చుకున్నారు. ఇతరులు 13 మంది వుండగా ఏడుగురు ఓటు వేశారు. పురుషుల ఓటింగ్ శాతం 86.05 శాతం, మహిళల ఓటింగ్ శాతం 85.46 శాతంగా నమోదయ్యాయి. సంఖ్యాపరంగా మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నప్పటికీ ఓటు హక్కు వినియో గించుకున్న వారిలో పురుషులే ఎక్కువగా ఉండడం విశేషం. పోలింగ్‌శాతంలో వివిధ అంశాలను బేరీజు వేసుకుని గెలుపోటములపై ఆయా రాజకీయ పార్టీల నేతలు అంచనాలు వేసుకుంటున్నారు.

ఓటర్లు పెరిగినా... పోలింగ్ సేమ్

2019తో పోలిస్తే 2024లో ఓటర్ల సంఖ్య పెరిగినా పోలింగ్ శాతం మాత్రం ఇంచుమించు అలాగే ఉంది. 2019లో మొత్తం ఓటర్లు 2,68,558 మంది ఉంటే... ఈమారు కొత్తగా 23,874 మంది ఓటర్లు ఓటు హక్కు పొందారు. 2019లో 140 పోస్టల్ ఓట్లతో కలుపుకుని మొత్తం 2,28,469 మంది ఓటు హక్కు వినియోగించు కోగా, పోలింగ్ శాతం 85.07 శాతంగా నమోదైంది. అంటే ఈ ఎన్నికల్లో గతంలో కంటే అదనంగా కేవలం 0.67 శాతం ఓట్లు మాత్రమే పోలయ్యాయి.

తాడికొండలో 87.47 శాతం

తాడికొండ, మే 14: నియోజకవర్గంలో పోలింగ్ 87.47 శాతంగా నమోదైంది. నియోజకవర్గంలో 2,07,615 మంది ఓటర్లలో పురుషులు 1,00,093 మంది, మహిళలు 1,07,521 మంది, ట్రాన్స్ జెండర్స్ ఒకరు ఉన్నారు. సోమవారం జరిగిన పోలింగ్‌లో 1,81,603 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. వారిలో పురుషులు 88,318 మంది, మహిళలు 93,285 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గత ఎన్నికల్లో 83 శాతం పోలింగ్ నమోదు కాగా, ఈసారి 87 శాతం మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ప్రత్తిపాడులో 82.53 శాతం

ప్రత్తిపాడు, మే 14: ప్రత్తిపాడు నియోజకవర్గంలో 82.53 శాతం పోలింగ్ జరిగినట్లు ప్రత్తిపాడు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీకర్ తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో మొత్తం 267888 మంది ఓటర్లు ఉండగా అందులో 221090 ఓట్లు పోలయ్యాయి.

బీసీ నాయకుడి మృతి తీరని లోటు..

● రామాంజనేయులు

వట్టిచెరుకూరు, మే 14: ముట్లూరు గ్రామానికి చెందిన టీడీపీ బీసీ ముఖ్య నాయకుడు బెల్లంకొండ తిరుపతయ్య(65) రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, అతని మృతదేహాన్ని మంగళవారం జీజీహెచ్ మార్చురీలో టీడీపీ అభ్యర్థి బూర్ల రామాంజనేయులు సందర్శించి కుటుంబసభ్యులను పరామర్శించారు. పెట్రోలు బంక్ వద్ద విధులు నిర్వహించి త్వరగా ఓటు వేసేందుకు కుటుంబ సభ్యులతో కలిసి వస్తానని తన ద్విచక్రవాహనంపై వెళుతుండగా నారాకోడూరు దాటిన తరువాత వెనుక వైపు నుంచి గుర్తుతెలియని వాహనం ఢీకొనగా అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న గ్రామ మాజీ సర్పంచ్ సీనియర్ టీడీపీ నాయకులు వీరిశెట్టి జగన్మోహనరావు, మండల ఉపాధ్యక్షుడు సాంబశివరావు, చేబ్రోలు కోటేశ్వరరావులు సంఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని జీజీహెచ్ మార్చురీకి తరలించారు. స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

అలరించిన భక్తి సంగీత విభావరి

గుంటూరు(తూర్పు), మే 14 : స్థానిక నల్లచెరువు కోదండ రామాలయంలో స్వర రాగ సుధా ఆధ్వర్యంలో శిరిడి సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన భక్తి సంగీత విభావరి ఆకట్టుకుంది. గాయనీ, గాయకులు కేవీ సాయిబాబా శర్మ, కృష్ణకుమారి బృందం పలు భక్తి గీతాలు శ్రావ్యంగా ఆలపించారు.

అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నమోదైన పోలింగ్ ఇలా...

అసెంబ్లీ	మొత్తం	పురుషులు	మహిళలు	ట్రాన్స్‌జెండర్లు	మొత్తం	పోలింగ్‌శాతం
తాడికొండ(ఎస్‌సీ)	207615	88318	93285	0	181603	87.47
మంగళగిరి	292432	121038	129697	7	250742	85.74
పొన్నూరు	227135	93464	99552	3	193019	84.98
తెనాలి	267624	99368	104449	15	203832	76.16
ప్రత్తిపాడు(ఎస్‌సీ)	267888	107699	113375	16	221090	82.53
గుంటూరు పశ్చిమ	278158	89844	95211	10	185065	66.53
గుంటూరు తూర్పు	250691	86255	90386	11	176652	70.47
మొత్తం	1791543	685986	725955	62	1412003	78.81

కృష్ణబాబు కాలనీలో ఇరువర్గాల ఘర్షణ

● గంజాయి మత్తులో సోదరులపై కర్రలు, రాళ్లతో విచక్షణారహితంగా దాడి

గుంటూరు, మే 14 : స్థానిక నగరం పాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలోని కృష్ణబాబు కాలనీలో మంగళవారం గురువారం మధ్య ఘర్షణ జరిగింది. గంజాయి మత్తులో ఉన్న ఓ వర్గం కర్రలు రాళ్లతో ఇద్దరు సోదరులపై విచక్షణ రహితంగా దాడికి పాల్పడింది. గాయపడిన బాధితులు జీజీహెచ్‌లో చికిత్స పొందుతుండగా అక్కడకు కూడా వెళ్లిన ఈ ముఠా సెలైన్ స్టాండ్‌తో మరోసారి వారిపై దాడికి తెగబడ్డారు. దీంతో వైద్యులు సిబ్బంది రోగులు భయాందోళనకు గురయ్యారు. పోలీసులు రావడంతో నిందితులు పరారయ్యారు. వివరాలు ఇలా ఉన్నాయి. కేవీపీ కాలనీకి చెందిన మున్నా కార్ డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. మంగళవారం సాయంత్రం అదే ప్రాంతానికి చెందిన తన స్నేహితుడైన ప్రభువును మున్నా బావ అంటూ సంబోధించాడు. దీంతో నీకు బావనా.. ఎవడ్రా అంటూ ప్రభువు గొడవ దిగాడు. స్థానికులు సర్ది చెప్పడంతో గొడవ అంతటితో సద్దుమణిగింది. అయితే మున్నా తన తమ్ముడైన హనీఫ్‌తో కలిసి కృష్ణ బాబు కాలనీలోని గ్రీన్ పార్క్ అపార్ట్మెంట్ ఎదురు ఖాళీ స్థలంలో కారుని పార్క్ చేశాడు. అక్కడ సోదరులు కలిసి మద్యం సేవిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభు, కోటి, ప్రవీణ్, లచ్చి తదితరులు కర్రలు ఇనుపరాడ్‌లతో వారిపై విచక్షణారహితంగా కొట్టారు. అదే సమయంలో పక్కన ఉంటున్న యువకులు అడ్డుకునేందుకు రాగా వారిపై కూడా దాడి చేశారు. గాయపడిన బాధితులను జీజీహెచ్‌కు తరలించారు. అయితే ప్రభువు ఆయన అనుచరులు జీజీహెచ్‌కు కూడా వచ్చి మరోసారి బాధితులపై దాడి చేశారు. పోలీసులు రావడంతో పరారయ్యారు. ఈ మేరకు నగరంపాలెం పీఐ మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో ఎస్ రవీందర్‌నాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

పది సీబీఎస్ఈ సిలబస్‌పై శిక్షణ

గుంటూరు(విద్య), మే 14 : పది సీబీఎస్ఈ సిలబస్‌కు సంబంధించి బయాలజీ, ఇంగ్లిష్, ఫిజికల్ సైన్స్, సోషల్ స్టడీస్ సబ్జెక్టులపై ఈనెల 19వ తేదీన జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వనున్నట్లు ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 19న ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఓరియంటేషన్ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక లాంలో గల చలపతి ఇంజనీరింగ్ కళాశాలలో శిక్షణా తరగతులు ఉంటాయని వివరించారు. ఇప్పటికి దాదాపు 200 మందికి పైగా ఉపాధ్యాయులు తమ పేర్లు రిజిస్టర్ చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న ఉపాధ్యాయులు 19వ తేదీ ఉదయం 9:30 కల్లా చలపతి ఇంజనీరింగ్ కళాశాలకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా రిజిస్టర్ చేసుకోని ఉపాధ్యాయులు వెంటనే తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా ఎమ్మెల్సీ లక్ష్మణరావు సూచించారు.

శకుంతల భౌతికకాయం వద్ద ప్రముఖుల నివాళి

గుంటూరు, మే 14 (ఆంధ్రజ్యోతి): జనచైతన్య గ్రూపు సంస్థల వ్యవస్థాపకురాలు మాదల శకుంతల భౌతికకాయాన్ని పలువురు ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గోరంట్ల బుచ్చయ్యచౌదరి, సీపీఐ రాష్ట్ర నేత ముప్పాళ్ల నాగేశ్వరరావు, మిర్చియార్డు మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు తదితరులు మంగళవారం ఉదయం ఆమె భౌతికకాయం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

గుంటూరు, మే 14: విద్యుత్ లైన్‌ల నిర్వహణలో భాగంగా బుధవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు చంద్రమౌళీనగర్, దేవాపురం, కృష్ణనగర్, లక్ష్మీపురం మెయిన్ రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డి 8 సెక్షన్ ఏఈ చిట్టిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ అంతరాయానికి ప్రజలు సహకరించాలని కోరారు.

మేడికొండూరు మండలంలో..

మేడికొండూరు, మే 14: 33 కేవీ విద్యుల్‌లైన్లలో మరమ్మతులు, చెట్లకొమ్మలు తొలగించే పనులు చేస్తున్నందున మండలపరిధిలోని మేడికొండూరు, సిరిపురం, పాలడుగు, కొర్రపాడు, జంగంగుంట్లపాలెం, పొట్లపాడు, మండపా డు, సరిపూడి, వెలవర్తిపాడు, గుండ్లపాలెం, విశదల గ్రామాలకు బుధవారం ఉద యం 7గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్‌సరఫరా నిలిపి వేస్తున్నట్లు డోకిపర్రు ఏఈ నాగరాజకుమార్ మంగళవారం తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించ వలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

అనుమానాస్పద స్థితిలో దళిత యువకుడి మృతి

తుళ్లూరు, మే 14: మండలపరిధిలోని వడ్డమాను గ్రామంలో వైసీపీ నేత చుండు నర్శిరెడ్డి దగ్గర పని చేస్తున్న దళిత యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. సోమవారం మధ్యాహ్నం పొలంలో ఓ చెట్టుకింద మృతదేహం పడిఉంది. చేబ్రోలు మండలం కొత్తరెడ్డిపాలెం గ్రామానికి చెందిన మురికిపూడి బుల్లిబాబు (33) చుండు నర్శిరెడ్డి దగ్గర పది సంవత్సరాలుగా పని చేస్తున్నాడు. మద్యం తాగే అలావాటు ఉంది. మృతదేహంపై రక్తపు గాయాలున్నాయని, సహజ మరణం కాదని, హత్య అని తల్లి మురికి పూడి మరియమ్మ తుళ్లూరు పోలీసుస్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేసింది. తన కొడుకు చావుకు కారణం చుండు నర్శిరెడ్డి కొడుకు, కుటుంబసభ్యులని ఫిర్యాదులో పేర్కొనింది. తరచు నర్శిరెడ్డి, అతని కుమారుడు తన కొడుకు జీతం డబ్బులు అడిగితే కొట్టటం తిట్టటం చేసేవారని, ఆ విషయం ఫోన్‌లో బుల్లిబాబు చెప్పేవాడని ఆమె ఫిర్యాదులో తెలిపింది. తుళ్లూరు సీఐ సుభానీ అనుమానస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని అమరావతి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

రూ.400 కోసం చెలరేగిన వివాదం

● ఛాతిపై కొట్టడంతో వ్యక్తి మృతి

మంగళగిరి, మే 14: డబ్బుల కోసం చెలరేగిన వివాదంలో ఇద్దరు గొడవ పడుతుండగా మధ్యలో వెళ్లిన మూడో వ్యక్తి చనిపోయాడు. మంగళగిరి పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణాజిల్లా పామర్రు మండలం కనుమూరు గ్రామానికి చెందిన రామవరపు నాగరాజు (38), సుబ్బారావు సోదరులు కూలీ పనుల నిమిత్తం మంగళగిరి వచ్చి శ్రీశైలనగర్‌లో నివాసం ఉంటున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం రాయలసీమ ప్రాంతానికి చెందిన కొండారెడ్డి అనే వ్యక్తితో సుబ్బారావుకు మద్యం మత్తులో గొడవ జరిగింది. తనకు ఇవ్వవలసిన రూ.400 ఇవ్వాలని కొండారెడ్డి సుబ్బారావుతో ఘర్షణకు దిగాడు. ఈ నేపథ్యంలో నాగరాజు అక్కడకు చేరుకుని తన తమ్ముడితో ఎందుకు గొడవ పడుతున్నావని అడ్డుకున్నాడు. దీంతో కొండారెడ్డి నాగరాజు ఛాతిపై రెండు చేతులతో బలంగా మోదాడు. ఇటీవల గుండె సమస్యతో స్టంట్ వేయించుకున్న నాగరాజు అక్కడికక్కడే కుప్ప కూలిపోయాడు. వెంటనే ఆసుపత్రికి తరలించగా, అప్పటికే అతను మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. మంగళగిరి పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నవులూరులో వివాహిత బలవన్మరణం

మంగళగిరి సిటీ, మే 14: భార్యాభర్తల మధ్య తలెత్తిన మనస్పర్ధల కారణంగా మంగళగిరి మండలం నవులూరు గ్రామంలో ఓ వివాహిత బలవన్మరణానికి పాల్పడింది. మంగళగిరి రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నవులూరుకు చెందిన టీ.వెంకట రాఘవేంద్రరావు ఏసీ మెకానిక్‌గా పనిచేస్తుంటాడు. విజయవాడకు చెందిన మౌనిక (30)తో రాఘవకు 13 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. ఇటీవల భార్యాభర్తల మధ్య తరచు గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో మౌనిక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి సోదరుడు నారాయణం రామకృష్ణ ఫిర్యాదు మేరకు మంగళగిరి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భార్యపై అనుమానంతో టవర్ ఎక్కి దూకేందుకు యత్నం

దుగ్గిరాల, మే 14 : భార్యపై అనుమానంతో సెల్‌టవర్ ఎక్కి వ్యక్తి దూకేందుకు యత్నించిన ఘటన కేఆర్‌కొండూరులో జరిగింది. గ్రామానికి చెందిన షేక్ నాగుల ఏడాదికాలంగా కంచర్లపాలెంలో ఓవ్యక్తికి సంబంధించిన కర్మాగారంలో పనిచేస్తున్నాడు. భార్య ఫాతిమాపై అనుమానంతో మంగళవారం సాయంత్రం స్వగ్రామం కేఆర్‌కొండూరుకు వచ్చి సెల్‌టవర్ ఎక్కి ఆత్మహత్య చేసుకునేందుకు యత్నించాడు. కాగా విషయం తెలుసుకున్న స్థానిక టీడీపీ నాయకుడు కొల్లూరు శివనాగ మల్లేశ్వరరావు, ఇలా చేయడం సరికాదని సర్దిచెప్పడంతో కిందికి దిగివచ్చాడు. ఈలోగా ఎస్ఐ మహీంద్ర ఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. దీనిపై భార్య ఫాతిమా మాట్లాడుతూ మద్యం తాగిన సమయాల్లో తరచూ ఇలాగే వ్యవహరిస్తుంటాడని, చెబుతోంది. పూర్తి వివరాలు తెలియరాలేదు. కాగా ఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు చేయలేదని ఎస్ఐ తెలిపారు.

ఏషియన్ పవర్ లిఫ్టింగ్‌లో పతకాల పంట



పతకాలు సాధించిన భరత్‌కుమార్, షేక్ ఆసియా


మంగళగిరి సిటీ, మే 14: హాంకాంగ్‌లో ఈ నెల 5 నుంచి 11వ తేదీ వరకు జరి గిన ఏషియన్ పవర్ లిఫ్టింగ్ యూనివర్సిటీ కప్ పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు బంగారు పతకాలు సాధించారు. భారత జట్టు తరపున ఆంధ్రప్రదేశ్ నుంచి జిల్లాకు చెందిన డాక్టర్ షేక్ ఆసియా మహిళల 69 కిలోల విభాగంలో నాలుగు స్వర్ణ పతకాలు, మంగళగిరికే చెందిన మరో లిఫ్టర్ పీ.భరత్ కుమార్ 59 కిలోల విభాగంలో నాలుగు స్వర్ణ పతకాలు సాధించారు. నిమ్రా వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ ఇంటర్న్‌షిప్ చేస్తున్న ఆసియా వైఎస్ఆర్ వైద్య ఆరోగ్య విశ్వవిద్యాలయం తరపున ఈ పోటీల్లో పాల్గొన్నారు. భరత్‌కుమార్ ఏబీఎస్ కళాశాల (కృష్ణా యూనివర్సిటీ) తరపున ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఇద్దరూ చెరో నాలుగు బంగారు పతకాలు సాధించి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ చరిత్రలో సరికొత్త రికార్డును నెలకొల్పారు. ఆసియా, భరత్‌కుమార్‌లు మంగళగిరి ఫిట్ జోన్‌లో షేక్ సంధాని వద్ద శిక్షణ పొందుతున్నారు. వీరిని పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మద్ది ప్రభాకర్‌రావు, ప్రధాన కార్యదర్శి సకల సూర్యనారాయణ, గౌరవ అధ్యక్షుడు గంటా వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొమ్మాకుల విజయ భాస్కరరావు, షేక్ సంధాని, ప్రతినిధులు సకల కోటేశ్వర రావు, ఆర్ఎన్ వంశీకృష్ణ, గుమ్మడి కోటేశ్వరరావు, బి.చంద్రిక, పీ.భాస్కరరావు, బి.ప్రసాద్ తదితరులు అభినందించారు.

టెన్త్, ఇంటర్ తరవాత What Next

సైన్స్ విద్యార్థుల కోసం

అన్ని బోర్డులకు సంబంధించిన టెన్త్, ఇంటర్ ఫలితాలు వెలువడ్డాయి. నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా కెరీర్‌ను తీర్చిదిద్దుకునేందుకు సమయం ఇదే. నిజానికి ఇప్పుడు ఎన్నో కెరీర్లు ఉన్నాయి. సైన్స్, కామర్స్, ఆర్ట్స్ అలాగే మెడిసిన్, ఇంజనీరింగ్.... ఇలా ఎటువైపు మొగ్గుచూపినా అందమైన భవిష్యత్తును నిర్మించుకోవచ్చు. ఉదాహరణకు ఇంగ్లీష్ చదివితే ఏమి వస్తుందన్న ప్రశ్నకు లెక్చరర్, ట్రాన్స్‌లేటర్ కావచ్చన్నది ఒకప్పటి సమాధానం. కార్పొరేట్ ట్రైనర్ మొదలుకుని కంటెంట్ రైటింగ్ ఉనికిలోకి వచ్చిన తరవాత ఇంగ్లీష్ స్వరూప స్వభావమే మారింది. చివరాఖరుకు సినిమాలకు అడుగున ఆంగ్లంలోకి డైలాగ్స్‌ను అనువదించడం కూడా ఒక వృత్తిగా నేడు మారింది. ఏ సబ్జెక్టు తీసుకున్నా వృత్తిలో ఇమిడిపోగలిగే, నిలదొక్కుకోగలిగే విధమైన కెరీర్లు కుప్పలు తెప్పలుగా నేడు ఉన్నాయి. అలాగే కొన్ని వృత్తుల్లో చేరిన మొదటి నెలలోనే అధిక ఆదాయం ఉండదు. ఉదాహరణకు డాక్టర్ కాగానే, లాయర్ అవ్వగానే లక్షలు రావు. అనుభవం మాత్రమే అధిక ఆర్జనకు, ఆ వృత్తిలో నిలదొక్కుకునేందుకు వీలు కల్పిస్తాయి. ఏయే విభాగాల వారికి ఎలాంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయో అవగాహన ఏర్పడితే చాలు. ఈ రోజుల్లో వివరాలు తెలుసుకోవడం సులువు. అదనపు సమాచారం కోసం ఇంటర్నెట్‌లో వెతుక్కోవచ్చు. కోర్సుల ఎంపిక అనేది మున్ముందు జీవితాన్ని నిర్ణయించేది. అందుకే ఆచి తూచి అడుగు వేయాలి. ఎంపిక చేసిన కొన్ని కాలేజీలను మాత్రమే ఇక్కడ ప్రస్తావించాం.





మెరైన్ ఇంజనీరింగ్

ఇంజనీరింగ్ బ్రాంచ్‌ల్లో మెరైన్ ఇంజనీరింగ్ కూడా ప్రత్యేకమైనది. సైన్స్ సబ్జెక్టులతో ఇంటర్ పూర్తి చేసిన వారు ఈ రంగంలోకి వెళ్లడానికి అర్హులు. ఐఐటీల్లో సీటు రావాలంటే జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ర్యాంకు తెచ్చుకోవాల్సిందే. ప్రైవేటు రంగం విస్తృతం అవుతున్న ఈ రోజుల్లో దీనికి మంచి భవిష్యత్తు ఉంటుందనడంలో ఎలాంటి అనుమానం లేదు.

ఐఐటీలు కాకుండా మెరైన్ ఇంజనీరింగ్‌ను అందిస్తున్న కాలేజీలు

List of marine engineering colleges

- T.S. Chanakya, karaus, New Mumbai - 400 706
- Haldia Institute of Maritime Studies And Research ICARE Complex, Marine Campus, P.O. Hatiberia, Haldia Dist. Purba Medinipur, 721657, West Bengal. Phone Nos: 03224 267501 / 267502
- RL Institute of Nautical Science, T.V.R Nagar Aruppukottai Road Elliyerpatti, Madurai, Tamil Nadu 6250224. Phone: 0452 391 8614
- Marine Engineering Research Institute, P-19, Taratolla Rd, Kol kata - 700088, Ph:033 2401 4675.
- Marine Engineering & Research Institute, Hay Bunder Road, Mumbai - 400033
- Lal Bahadur Shastri College of Advanced Maritime Studies & Research, Hay Bunder Road, Mumbai, Maharashtra 400033. Ph: 022 2371 9931
- The Calcutta Technical School, 110 SN Banerjee Road, Kolkatta - 700013
- Andhra University College of Engi neer-ing- Visakhapatnam, Andhra pradesh
- White Shark Marine Institute-New Delhi, Delhi
- Gujarat Technological University-Ahmedabad, Gujarat
- Praveenya Institute Of Marine Enginee ring - Vizianagaram, Andhra pradesh

కంప్యూటర్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ

కంప్యూటర్ సంబంధిత కోర్సుల్లో చేరాలనుకుంటే డిగ్రీ స్థాయిలో బిసిఏ ఉండేది. అయితే ఇంజనీరింగ్, ఎంసిఏ కోర్సుల్లో సీట్లు పెరిగిన తరవాత బిసిఏకు తెలుగు రాష్ట్రాల్లో ఆదరణ తగ్గింది. అలాగే ఇంటర్‌లో మేథ్స్ చదివి, డిగ్రీ పూర్తిచేసినవారు మాత్రం ఎంసిఏ కోర్సులో చేరవచ్చు. ఏ సబ్జెక్టులతోనైనా డిగ్రీ అర్హతతో పెద్ద సంస్థల్లో కంప్యూటర్ లాంగ్వేజెస్ నేర్చుకుని సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్స్‌గా, హార్డ్‌వేర్ ప్రొఫెషనల్స్‌గా స్థిరపడుతున్నారు. ఎంబిఏకు తోడు సాఫ్ట్‌వేర్‌పై మంచి అవగాహన ఉన్నవారు సాఫ్ట్‌వేర్ మార్కెటింగ్ కూడా చేస్తున్నారు. మొత్తం ఇంజనీరింగ్ కోర్సులకున్న అవకాశాలతో సమానంగా ఐటీ ఉద్యోగాలు లభిస్తున్నాయి. బీఈ/బీటెక్‌లో మొదట సీఎస్‌ఈ మాత్రమే ఉండేది. కాలక్రమంలో పలు ఆప్షన్స్ అందులోనూ వచ్చాయి. ఏఐ, మెషీన్ లెర్నింగ్, ఐఓటీ, క్లౌడ్, బ్లాక్‌చెయిన్.. ఇలా పలు విభాగాలు ఆవిర్భవించాయి. ఇవన్నీ కలిసి, వేర్వేరుగా ఒక కోర్సుగా రూపొందాయి.

ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ

మేథ్స్‌తో ఇంటర్ తరవాత ఇంజనీరింగ్‌లో చేరవచ్చు. సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ సహా పలు ఇంజనీరింగ్ కోర్సులను అందిస్తున్నాయి. అవి చేసి ఇంజనీరింగ్ టెక్నీషియన్, ఎలక్ట్రానిక్ అండ్ టెలీ కమ్యూనికేషన్ ఇంజనీర్, అగ్రికల్చరల్ ఇంజనీర్, మైనింగ్ అండ్ పెట్రోలియం ఇంజనీర్, ప్లాస్టిక్ అండ్ రబ్బర్ టెక్నాలజిస్ట్, సిరామిక్ టెక్నాలజిస్ట్, టెక్స్‌టైల్ టెక్నాలజిస్ట్, ప్యాకేజింగ్ టెక్నాలజిస్ట్, లెదర్ టెక్నాలజిస్ట్‌లు కావచ్చు.

దిక్సూచి DIKSUCHI

ఏవియేషన్ ఇండస్ట్రీ

మేథమెటిక్స్, ఫిజిక్స్‌తో ఇంటర్ పూర్తి చేసినవారు ఏరోనాటికల్ ఇంజనీరింగ్, సంబంధిత ఉద్యోగాలు చేయవచ్చు. సైన్సేతర రంగాలకు చెందిన విద్యార్థులు కమర్షియల్ ఏవియేషన్‌లోని క్యాబిన్ క్రూ, గ్రౌండ్ డ్యూటీ ఉద్యోగాలు ఎంచుకోవచ్చు. క్యాబిన్ క్రూ విషయంలో కొంత ఎగ్జయిట్‌మెంట్ ఉంటుంది. వివిధ దేశాలు తిరగడం, భిన్నమైన వ్యక్తులను కలుసుకోవడం వీరి ఉద్యోగంలో భాగం.

ఏవియేషన్ కోర్సులను అందిస్తున్న కొన్ని సంస్థలు

- Central training establishment, Hyderabad.
- Global institute, B-1/637, 1st Flr, Janakpuri, Delhi - 110058
- Indian aviation academy, Office 7& 8, Rushabh Complex, Oshiwar Link Road, Andheri West, Mumbai - 400053.
- Aptima air hostess academy, Block-J, Rajouri garden, New Delhi-110027

సివిల్ ఏవియేషన్

భారతదేశంలో పౌరవిమానయాన మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని డైరెక్టరేట్ ఆఫ్ సివిల్ ఏవియేషన్స్ అత్యున్నతమైన సంస్థ. ఇది దేశంలోని ఎయిర్‌పోర్టులకు సంబంధించిన చాలా వ్యవహారాలను పర్యవేక్షిస్తుంది. ఏరోనాటికల్ ఇంజనీరింగ్ చేసినవారు కూడా ఈ రంగంలోకి వెళ్లవచ్చు. ఇందులో ప్రధానంగా టెక్నికల్ అండ్ ఇంజనీరింగ్ డివిజన్, కమర్షియల్ డివిజన్ ఉంటాయి. ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్, ఫిట్టింగ్ మొదలు ఎగిరే ప్రక్రియ వరకు ఇంజనీరింగ్ విభాగం పనే. కమర్షియల్ విభాగంలో కార్గో, ప్యాసింజర్ విమానాల సేవలు ఉంటాయి. పైలెట్ ట్రెయినింగ్‌ను ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు నిర్వహిస్తున్నాయి. వీటికి ఫీజు లక్షల్లో ఉంటుంది. ఎంట్రెన్స్ టెస్ట్‌లు, మెరిట్ ఆధారంగా ఇందులో చేర్చుకుంటారు. కంటిచూపు, ఫిజికల్ ఫిట్‌నెస్ చక్కగా ఉండాలి. కమర్షియల్ ఏవియేషన్, ఎయిర్‌పోర్ట్, టెక్నికల్ అండ్ ఇంజనీరింగ్ డివిజన్, ఎయిర్ క్రాఫ్ట్ మాన్యుఫ్యాక్చరింగ్, కమర్షియల్ ఆపరేషన్ డివిజన్‌లో ఉద్యోగాలు ఉంటాయి. హోదాను బట్టి వీటిల్లో వేల రూపాయల నుంచి లక్షల రూపాయల వరకు నెల వేతనాలు లభిస్తాయి.

Colleges, Institutions and Universities

Some of the institutes offering aviation courses are as follows.

- Indian Institute of Aeronautics, Delhi.
- Bharat institute of aeronautics, Patna.
- Institute of aeronautics & Engineering, Bhopal.
- Flytech Aviation, PlotNo:24, Arunodaya Building, Paigah Colony, S.P Road, Secunderabad, Hyderabad-500006, Telangana, INDIA. Tel: (91)-040-66200000
- Avalon aviation academy, aptech house, A/65, MIDC, Andheri (E), Mumbai- 400093.
- There are multiple Aviation centres in Mumbai itself.
- Bombay university or Mumbai university now offers a 3 year B.Sc course in aviation. The course is being conducted by the institute of aviation and aviation safety (IAAS), an educational wing of the Mumbai based federation of Indian pilots. This course also trains students to be pilots and thus also offers commercial pilot's licenses (CPL) if one wishes to become a pilot.

షిప్పింగ్ ఇండస్ట్రీ

కనీసం 60 శాతం మార్కులతో ఫిజిక్స్, మేథమెటిక్స్‌తో ఇంటర్ పూర్తిచేసినవారు షిప్పింగ్, మర్చంట్ నేవీకి సంబంధించిన కోర్సుల్లో చేరవచ్చు. ఎంట్రెన్స్ టెస్ట్‌లు, మెరిట్ ఆధారంగా ఇందులో చేర్చుకుంటారు. ఇందులో డిగ్రీ, డిప్లొమా కోర్సులు ఉంటాయి. కంటిచూపు, ఫిజికల్ ఫిట్‌నెస్ చక్కగా ఉండాలి. ప్రధానంగా రెండు రకాల కోర్సులు ఉంటాయి.

- షిప్పింగ్
- మర్చంట్ నేవీ

(మిగిలిన వివరాలు రేపటి పేజీలో)

'దిక్సూచి' వెబ్ పేజీలో.. సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/pZH3yY5లో చదవండి.

నవ్య | చిత్రజ్యోతి

వర్క్ పూర్తి చేసుకున్న తలైవా



తమిళ చిత్రరంగ సూపర్‌స్టార్ రజనీకాంత్ నటిస్తున్న 'వేట్టయాన్' చిత్రం షూటింగ్ దాదాపు పూర్తి కావొచ్చింది. ఈ సినిమా తెలుగు టైటిల్ ఏమిటన్నది ఇంకా వెల్లడించలేదు. 'జై భీమ్' సినిమాకు దర్శకత్వం వహించిన టీజే జ్ఞానవేల్ ఈ సినిమాను రూపొందిస్తున్నారు. లైకా ప్రొడక్షన్స్ బేనరుపై సుభాస్కరన్ నిర్మిస్తున్నారు. అమితాబ్ బచ్చన్, ఫహద్ ఫాసిల్, రానా, మంజు వారియర్ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. తన పాత్రకు సంబంధించిన వర్క్‌ను రజనీకాంత్ పూర్తి చేసుకోవడంతో చిత్ర యూనిట్ ఆయనకు వీడ్కోలు పలికింది. భారీ స్థాయిలో అంచనాలు కలిగిన ఈ సినిమాను అక్టోబర్‌లో విడుదల చేయనున్నట్లు నిర్మాత ప్రకటించారు. అనిరుధ్ రవిచంద్రన్ సంగీతాన్ని అందిస్తుండగా, ఎస్.ఆర్.కతీర్ సినిమాటోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు.

భారీ సెట్‌లో నాని పోరాటాలు



ఇంతకుముందెన్నడూ పోషించని పవర్ ప్యాక్డ్ పాత్రలో నాని నటిస్తున్న 'సరిపోదా శనివారం' షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ శివార్లలో ఉన్న అల్యూమినియం ఫ్యాక్టరీలో జరుగుతోంది. హై బడ్జెట్‌తో రూపొందిస్తున్న ఈ సినిమాకు వివేక్ ఆత్రేయ దర్శకుడు. ప్రస్తుతం చిత్రీకరిస్తున్న పతాక సన్నివేశాల కోసం ఓ భారీ సెట్ వేశారు. ప్రియాంక మోహన్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాలో ఎస్ జె సూర్య కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆగస్టు 29న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు నిర్మాతలు డీవీవీ దానయ్య, కల్యాణ్ దాసరి చెప్పారు.

లవ్ బడ్డీ



'ఊర్వశివో రాక్షసివో' చిత్రం తర్వాత అల్లు శిరీష్ నటిస్తున్న చిత్రం 'బడ్డీ'. యూత్‌ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకుంది. శామ్ ఆంటోన్ దర్శకత్వంలో జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. ఈ సినిమాలోని తొలి పాట 'ఆ పిల్ల కనులే..'ను బుధవారం విడుదల చేస్తున్నారు. హిప్ హాప్ తమిళ స్వరపరిచిన పాట ఇది. గాయత్రి భరద్వాజ్ కథానాయికగా నటించిన ఈ చిత్రం విడుదల తేదీని త్వరలో ప్రకటిస్తామని నిర్మాత చెప్పారు.

రూ.835 కోట్లతో రామాయణ



ప్రస్తుతం అందరి దృష్టీ బాలీవుడ్‌లో రూపొందుతున్న భారీ పౌరాణిక చిత్రం 'రామాయణ' మీదే ఉంది. రణబీర్ కపూర్ రాముడిగా, సాయిపల్లవి సీతగా నటిస్తున్న ఈ చిత్రం షూటింగ్ కొనసాగుతోంది. చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈ సినిమాను రూపొందించడానికి దర్శకుడు నితీశ్ తివారి కృషి చేస్తున్నారు. రెండు భాగాలుగా తయారవుతున్న ఈ సినిమా బడ్జెట్ ఎంతో తెలుసా? రూ. 835 కోట్లు. అది కూడా కేవలం తొలి భాగం కోసమే. నిర్మాణపరంగా ఎక్కడా రాజీ పడకుండా నిర్మాత నమిత్ మల్హోత్రా ఖర్చు పెడుతూ, భారతీయ భాషలన్నింటిలోకి సినిమాను విడుదల చేయాలనే ప్లాన్‌లో ఉన్నారు. సినిమా షూటింగ్ ఒక ఎత్తు అయితే, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా ఎంతో కీలకం. అందుకే 600 రోజులు కేవలం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కోసం కేటాయించనున్నారు. విమర్శలకు ఎక్కడా తావు లేకుండా, భారతీయ సినిమా ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా మరోసారి చాటే విధంగా 'రామాయణ' నిర్మాణం జరుగుతోంది. మరి ఈ సినిమా విడుదల ఎప్పుడు? ఆ విషయంలో కూడా క్లారిటీ ఇచ్చారు ట్రేడ్ ఎనలిస్ట్ సుమిత్ కడేల్. ' 2027 అక్టోబర్‌లో 'రామాయణ' చిత్రం తొలి భాగం విడుదలవుతుంది' అంటూ ఎక్స్ ఖాతా ద్వారా ఆయన వెల్లడించారు.

ఆ మాస్క్ కథ ఏమిటి?



'ప్రేమిస్తే' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. తమిళ నటుడు భరత్ నటించిన 'మిరల్' సినిమా ఈ నెల 17న విడుదల కానుంది. వాణి భోజన్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రానికి ఎం.శక్తివేల్ దర్శకత్వం వహించారు. సీహెచ్ సతీశ్‌కుమార్ నిర్మించారు. ఇటీవల విడుదల చేసిన ట్రైలర్ అందరినీ భయపెట్టింది. తాజాగా రిలీజ్ డేట్ వెల్లడిస్తూ ఓ పోస్టర్ విడుదల చేశారు. ట్రైలర్‌లో ఓ వింత మాస్క్ హైలైట్ అయింది. పోస్టర్‌లోనూ ఆ మాస్క్ కనిపించింది. ఆ మాస్క్ కథ ఏమిటన్నది చిత్రం చూస్తే కానీ తెలియదని దర్శకుడు అంటున్నారు. ఈ చిత్రానికి సంగీతం: ఎస్.ఎన్.ప్రసాద్, సినిమాటోగ్రాఫర్: సురేశ్ బాలా, సమర్పణ: జగన్మోహిని, ఢిల్లీ బాబు.

రియలిస్టిక్ ఎంటర్‌టైనర్



పాపులర్ కమెడియన్ గెటప్ శీను లీడ్ రోల్‌లో నటించిన చిత్రం 'రాజు యాదవ్'. కృష్ణమాచారి దర్శకత్వం వహించారు. కె.ప్రశాంత్ రెడ్డి, రాజేశ్ కల్లేపల్లి సంయుక్తంగా నిర్మించారు. ఈ నెల 17న 'రాజు యాదవ్' విడుదలవుతోంది. ఈ సందర్భంగా దర్శకుడు కృష్ణమాచారి మాట్లాడుతూ.. "దాదాపు 90 శాతం మంది మనుషుల్లో ఏదో ఒక చిన్న లోపం ఉంటుంది. ఇండియన్ మాజీ క్రికెటర్ లక్ష్మీపతి బాలాజీకి చిన్నప్పుడు ఏదో సర్జరీ జరిగింది. దాని కారణంగా ఆయన ఎప్పుడూ నవ్వుతున్నట్లే కనిపిస్తారు. ఈ స్ఫూర్తితో కథ రాసుకుంటే బాగుంటుంది అనిపించింది. నాకు సహజత్వం అంటే ఇష్టం. అందుకే ఈ సినిమాను ఓ రియలిస్టిక్ ఎంటర్‌టైనర్‌లా తెరకెక్కించాను. ఈ పాత్రకు జీవం పోసే నటుల కోసం వెతికే క్రమంలో గెటప్ శీను ఈ రోల్‌కు యాప్ట్ అనిపించింది" అని చెప్పారు.

ప్రేమ, కుటుంబ బాంధవ్యాలతో...



నిఖిల్ విజయేంద్రసింహా, తేజు అశ్విని జంటగా నటిస్తున్న చిత్రం 'సంగీత్'. సాద్ ఖాన్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని నవీన్ మనోహరన్, మాజ్ ఖాన్ నిర్మిస్తున్నారు. మంగళవారం ఈ చిత్రాన్ని ప్రారంభించారు. నిహారిక కొణిదెల చిత్ర బృందానికి స్క్రిప్ట్ అందించగా, శౌర్య కెమెరా స్విచ్చాన్ చేశారు. ముహూర్తపు షాట్‌కు ఎస్.ఎస్.కార్తికేయ క్లాప్ కొట్టారు. ఈ సందర్భంగా దర్శకుడు సాద్ ఖాన్ మాట్లాడుతూ "ప్రేమ, కుటుంబ బాంధవ్యాలతో సాగే కథ ఇది. ఓ పెళ్లి వేడుకలో జరిగే సంఘటనలను వినోదభరితంగా తెరకెక్కిస్తున్నాము" అని అన్నారు. హీరో నిఖిల్ విజయేంద్ర మాట్లాడుతూ "ఈ సినిమా కథ నా హృదయానికి దగ్గరగా ఉంది. ఇందులో కథానాయకుడు సమర్థ్ పాత్రలో నేను, స్వర పాత్రలో తేజు అశ్విని నటిస్తున్నారు" అని చెప్పారు.

విడిపోవడమే మా ఇద్దరికీ మంచిది

జీవీ ప్రకాశ్ కుమార్

తమిళ సంగీత దర్శకుడు, హీరో జీవీ ప్రకాశ్ కుమార్, గాయని సైంధవి దంపతులు తమ వైవాహిక బంధానికి ముగింపు పలికారు. విడాకులు తీసుకొన్నట్లు తెలిపారు. ఈ మేరకు వారిద్దరూ సోషల్ మీడియాలో ఓ ప్రకటన విడుదల చేశారు. 'మేమిద్దరం ఎంతో ఆలోచించిన మీదటనే విడిపోవాలనే నిర్ణయం



తీసుకున్నాం. ఇది మా ఇద్దరికీ మంచిదని నమ్ముతున్నాం. ఇకపై ప్రశాంతంగా జీవితాన్ని కొనసాగిస్తాం. మా కెరీర్‌లో మరింత రాణించేందుకు ఈ మార్పు దోహదం చేస్తుందనుకుంటున్నాం. మా నిర్ణయాన్ని అందరూ అర్థం చేసుకుంటారని భావిస్తున్నాం' అని జీవీ, సైంధవి ప్రకటనలో పేర్కొన్నారు. వారిద్దరూ 2013లో ప్రేమ వివాహం చేసుకున్నారు. వారికి కూతురు అన్వీ ఉంది. ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్‌కు జీవీ మేనల్లుడు అవుతాడు. 'అసురన్, సూరారైపొట్రు, రాజారాణి, ఒంగోలు గిత్త' తదితర చిత్రాలకు జీవీ సంగీతం అందించారు. హీరోగానూ పలు చిత్రాల్లో నటించారు.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/WTdsiVZ లో చదవండి.

ఎమ్మెల్యేపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

● కనపర్తి శ్రీనివాసరావు



బాధితుడిని పరామర్శిస్తున్న కనపర్తి శ్రీనివాసరావు, కోటేశ్వరరావు

గుంటూరు, మే 14 (ఆంధ్రజ్యోతి): తెనాలికి చెందిన ఓటరు సుధాకర్‌పై విచక్షణా రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరచిన ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, అతని అనుచరులపై హత్యాయత్నం కేసు నమోదుచేసి వెంటనే అరెస్టు చేయాలని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడిని మంగళవారం ఆయన పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే గంజాయి మూకతో మూకుమ్మడిగా పోలింగ్‌బూతులోకి ప్రవేశించటమేకాక అదేమని ప్రశ్నించిన ఓటరుపై దాడికి పాల్పడడం అత్యంత అమానుషమన్నారు. ఎంతో మంది ప్రముఖులు గంటల తరబడి క్యూలో నిలబడి ఓటు వేస్తుంటే, అవినీతి ఎమ్మెల్యే అన్నాబత్తునికి ఉన్న ప్రత్యేకతేమిటో అర్థం కావట్లేదన్నారు. పోలీసుల సమక్షంలోనే దాడికి పాల్పడిన నిందితులను వదిలేసి, బాధితుడిని నాలుగు గంటలపాటు పోలీసుస్టేషన్లోనే నిర్బంధించటమేమిటని ప్రశ్నించారు. ఆకురౌడీలుగా పేరుగాంచిన ఎమ్మెల్యేలు వల్లభనేని వంశీ, కొడాలి నాని, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, కాసు మహేష్‌రెడ్డి లాంటివారంతా ఓటమి భయంతో పిచ్చిపట్టినట్లు ప్రవర్తించారని కనపర్తి అన్నారు. బాధితుడిని పరామర్శించిన వారిలో కార్పొరేటర్ కొమ్మినేని కోటేశ్వరరావు తదితరులు వున్నారు.

తెనాలిలో 76.16 శాతం పోలింగ్

తెనాలి అర్బన్, మే 14: తెనాలి నియోజకవర్గంలో 76.16 శాతం పోలింగ్ నమోదైంది. నియోజకవర్గంలో 2 లక్షల 65వేల మంది ఓటర్లు ఉండగా 2 లక్షల 2 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. గతం కన్నా పోలింగ్ శాతం పెరగడంతో ఆ ప్రభావం ఏ పార్టీపై ఉందోనని పార్టీల నేతలు చర్చించుకుంటున్నారు. ఎవరికి వారే గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన ఓటింగ్ శాతం టీడీపీ అనుకూలమని, పథకాలు వైసీపీకి శ్రీరామరక్ష అని నేతలు చెప్పుకుంటున్నారు. అయితే ఓటర్లు ఇచ్చిన తీర్పు మాత్రం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తం అయ్యింది. 20 రోజుల పాటు రాజకీయాలపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికి గెలుపోటములపై ఉత్కంఠతో ఉండాల్సిందే .



విద్యుత్ తీగలపై పడిన చెట్ల కొమ్మలు

తెనాలిలో పెనుగాలులతో భారీ వర్షం

● విరిగిపడిన చెట్ల కొమ్మలు ● వేసవి ఉష్ణోగ్రతల నుంచి ఊరట

తెనాలి అర్బన్, మే 14: తెనాలి పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో మంగళవారం మధ్యాహ్నం పెనుగాలులతో కూడిన భారీవర్షం కురిసింది. అరగంటకు పైగా కురిసిన వర్షం, గాలుల కారణంగా పలుచోట్ల చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. విద్యుత్ తీగలు తెగిపోవడంతో పలు ప్రాంతాల్లో 4గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. చెట్ల కొమ్మలను తొలగించిన తరువాత విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. గత పది రోజులుగా వేసవి ఉష్ణోగ్రతలతో తల్లడిల్లుతున్న ప్రజలకు భారీ వర్షం ఊరట ఇచ్చింది. వాతావరణం చల్లబడటంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

రహదారులు జలమయం



చిన్నపాటి వర్షానికి చెరువును తలపిస్తున్న రోడ్డు

తెనాలి, మారీసుపేట మే 14: పట్టణంలో మంగళవారం మధ్యాహ్నం కురిసిన చిన్నపాటి వర్షానికి రహదారులన్నీ చెరువులుగా మారాయి. స్థానిక బోసురోడ్డులోని రైతు మార్కెట్ వద్ద డ్రైన్‌లు పొంగి మురుగు, వ్యర్థాలు రోడ్లపై నిలిచాయి. రైతు మార్కెట్‌లో కూరగాయలు కొనగోలు చేసేందుకు వినియోగదారులు ముఖ్యంగా మహిళలు మురుగు నీటితో ఇబ్బందులు పడ్డారు. చిన్నపాటి వర్షానికి ఇలా ఉంటే రేపు వచ్చే వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు పడవలసి వస్తుందో అని పట్టణ ప్రజలు వాపోతున్నారు. పట్టణంలో ఎప్పుడు రద్దీగా ఉండే గంగానమ్మపేట, కొత్తపేటలోని తాహసీల్దార్ కార్యాలయం రోడ్లలోని డ్రైన్‌లు పొంగి మురుగునీరు, వ్యర్థాలతో నిండిపోయాయి.



వల్లభాపురంలో ఉపాధిహామీ పనుల్లో పాల్గొన్న కూలీలు

ఉపాధి కూలీలు సమయపాలన పాటించాలి

● డీఆర్‌డీఏ ఏపీవో రవి

కొల్లిపర, మే 14: ఉపాధిహామీ పనుల కూలీలు సమయపాలన పాటించాలని డీఆర్‌డీఏ ఏపీవో మందా రవి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వల్లభాపురం, మున్నంగి, కొల్లిపర, చివలూరు తదితర గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధిహామీ పనులను ఆయన పరిశీలించారు. కూలీలకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ పేదప్రజలకు ఉపాధి కల్పించటానికే ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలియజేశారు. ఉపాధిహామీ పథకం ద్వారా నిరుపేదల ఆర్థిక పరిస్థితి మెరుగుపడే అవకాశం ఉందన్నారు. ఉపాధిహామీ పనుల్లో పాల్గొనే కూలీలకు తగిన సౌకర్యాలు కల్పించినట్లు తెలియజేశారు. కూలీలకు కొలతలు బట్టి వేతనం చెల్లించడం జరుగుతుందన్నారు. కూలీలు ఉష్ణోగ్రతలపై తగిన జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్‌లు వల్లభాపురం బుజ్జిబాబు, కనపర్తి సాగర్, వి.రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆరు ఎకరాల గడ్డివాము దగ్ధం

తెనాలి రూరల్, మే 13: మండలంలోని కొలకలూరులో మంగళవారం జరిగిన అగ్నిప్రమాదంలో ఆరు ఎకరాల గడ్డివాము దగ్ధమైంది. అగ్నిమాపన సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొలకలూరు బాపయ్యపేటకు చెందిన ఎమ్ఎస్ఎస్ మల్లికార్జునరావు తన పంట పొలంలోని ఎండుగడ్డిన వాముల దొడ్డిలో భద్రపరిచారు. గడ్డివాము నుంచి మంటలతో కూడిన పొగలు రావడాన్ని గమనించి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చి స్థానికుల సాయంతో ఆర్పేందుకు ప్రయత్నించారు. ఫైర్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపులోకి తెచ్చారు. ఈ సంఘటనలో రైతుకు సుమారు రూ.40వేల మేర నష్టం వాటిల్లినట్లు అధికారులు వెల్లడించారు. అదే విధంగా సోమవారం అదే ప్రాంతానికి చెందిన శ్రీనివాసరావు వామి సుమారు రెండు ఎకరాలు దగ్ధమైనట్లు అధికారులు చెప్పారు. ఆ ప్రమాదంలో రైతుకు దాదాపుగా రూ.25వేల మేర నష్టం జరిగినట్లు తెలియజేశారు. డ్రైవర్ చంద్రమోహన్, మురళీకృష్ణ, ఫైర్‌మెన్ ఎస్.రాజేష్, బొర్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సీబీఎస్ఈ పరీక్షలలో వివేకా విద్యార్థుల ప్రతిభ

తెనాలి అర్బన్, మే 14: సీబీఎస్ఈ నిర్వహించిన పదో తరగతి, 12వ తరగతి పరీక్షా ఫలితాలలో వివేకానంద సెంట్రల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. పరీక్షల ఫలితాలను మంగళవారం స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్ రావిపాటి వీరనారాయణ వెల్లడించారు. నూరుశాతం ఉత్తీర్ణత సాధించగా 10వ తరగతిలో జ్యోతిక 96శాతం మార్కులు సాధించింది. షేక్ షమీమ్ 95శాతం మార్కులు సాధించింది. 12వ తరగతిలో భావన 92శాతం మార్కులు, కౌశిక్, సుహాస్, శ్రీకర్‌లకు 90శాతం పైగా మార్కులు లభించాయి. 10వ తరగతిలో 34మంది, 12వ తరగతిలో 30మంది డిస్టింక్షన్ సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సీఈవో వెంకట్రామ్, గుత్తా వెంకటరత్నం, రామరాజులు తదితరులు అభినందించారు. వివేకా సీఈవో ఉదయ్‌కిరణ్, ప్రిన్సిపాల్ రమాదేవి పాల్గొన్నారు.

ప్రజాతీర్పుపై రాజకీయ పార్టీల్లో సమీక్షలు

● అధికార పక్షంలో అయోమయం
● యువ ఓటర్ల తీర్పుతోనే విజయంపై అంచనాలు



ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్‌ను అభినందిస్తున్న టీడీపీ శ్రేణులు

పొన్నూరు టౌన్, మే 14: సార్వత్రి ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత ప్రధాన రాజకీయ పార్టీలు ప్రజా తీర్పుపై మంగళవారం రోజంతా సమీక్షలతోనే కాలం గడిపారు. పొన్నూరు నియోజకవర్గంలో సుమారు 81.47 శాతం సోమవారం పోలింగ్ నమోదైనట్లు తెలుస్తుంది. వీటికి 2200 పోస్టల్ బ్యాలెట్లు అదనం రాజకీయ పార్టీల సమీక్షల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో విజయంపై ధీమా పెరుగుతుండగా అధికార వైసీపీ మాత్రం అయోమయంలో కొట్టుమిటాడుతోంది. పోలింగ్ సరళి అంచనావేసిన అధికార పార్టీ శ్రేణులో గెలుపు ధీమా సడలిపోతోంది. మంగళవారం ఉదయం నుంచి మండల పరిధిలోని చింతలపూడి దూళిపాళ్ళ నరేంద్ర కుమార్ స్వగృహం టీడీపీ శ్రేణులతో కిటకిటలాడింది. పోలింగ్ ముగిసిన తర్వాత గ్రామస్థాయి నాయకులు టీడీపీ శ్రేణులు తమ గ్రామంలో జరిగిన పోలింగ్ సరళిని వివరించటంతోపాటు గ్రామాల్లో పోలైన తీరు గురించి నరేంద్ర కుమార్‌కు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని పొన్నూరు, చేబ్రోలు, పెదకాకాని మండలాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి నరేంద్ర కుమార్‌ను కలిసి అభినందనలు తెలియజేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనపై విసిగి వేసారిన ప్రజలు అధికార మార్పిడికోసం ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు బారులు తీరారు. టీడీపీ కార్యకర్తలు వెల్లడించారు. ఓటింగ్ కేంద్రాల వద్ద ఎంత అసౌకర్యం ఉన్నప్పటికీ పోలింగ్ ఆలస్యంగా జరుగుతునప్పటికీ మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రత ఆతర్వాత చెదురుమదురు వర్షాలు పడి అసౌకర్యానికి గురైనప్పటికి ఓటర్లు పోలింగ్ కేంద్రం నుంచి వెళ్లిపోకుండా క్యూలైన్లలోనే గంటల తరబడి వేచివుండి ఓటువేసి తిరిగి వెళ్లారని వివరించారు. ఓటర్ల వ్యవహార శైలిని పరిశీలిస్తే ప్రభుత్వానికి వ్యతిరేక ఓటుతోనే పోలింగ్ జరిగినట్లు టీడీపీ నేతలు అంచనాలు వేస్తున్నారు. వీటికితోడు ప్రజల్లో ధూళిపాళ్ళ కుటుంబంపై ప్రేమాభిమానాలు, ఓటర్లను ప్రభావితం చేసినట్లు చెబుతున్నారు. గడిచిన ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్‌పై 16కేసులు నమోదు చేయటమే కాకుండా 30 రోజులు పాటు జైలు పాల చేసిన సంఘటన నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీలో కసిని పెంచింది. నరేంద్ర కుమార్‌పై వేధింపులు, నియోజకవర్గంలో ఓటర్లను పెను ప్రభావానికి గురిచేసాయని రాజకీయ విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు.

యువ ఓటర్లే విజయ నిర్ణేతలు

2024 యువ ఓటర్లే విజయ నిర్ణేతలుగా మారే అవకాశం ఉంది. పొన్నూరు నియోజకవర్గంలో నూతంగా ఓటు హక్కు వచ్చిన వారితో పాటు 25ఏళ్ల లోపు యువకులు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రానికి తరలి వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో తొలిసారి ఓటర్లు 4613 మంది ఉండగా 20-29 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న యువత 35,835 మంది ఓటర్లు, 30-39 మధ్య వయస్సు ఉన్న ఓటర్లు 58,153 మంది ఓటర్లు ఉన్నారు. వీరందరూ దూర ప్రాంతాలో ఉన్నత విద్యాభ్యాసం చేసే వారితో పాటు, హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాల్లో ఉద్యోగాలు చేసుకుంటున్న యువత కూడా పోలింగ్‌కు ఒకరోజు ముందే స్వగ్రామాలకు తరలివచ్చి ఓటింగ్‌లో పాల్గొన్నారు. యువ ఓటర్లు అధిక శాతం ప్రభుత్వ వ్యతిరేక ఓటింగ్ చేసివుంటారని అంచనాలు వున్నాయి. మరోవైపు వీరితో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలలో బారులు తీరారు. పెరిగిన నిత్యావసర వస్తువల ధరలు, పన్నులభారం, కుటుంబాలోని మహిళలపై అధిక ప్రభావాన్ని చూపెడుతుంది. దీనికితోడు కూటమి మ్యానిఫెస్టోలో ఉన్న సూపర్ 6 సంక్షేమ పథకాలపై ఆకర్షితులవుతున్న మహిళలు మార్పు కోరుకుంటూ కూటమికే పట్టం కట్టబోతున్నారని సర్వత్రా చర్చ నడుస్తోంది. ప్రతిపక్షంలో ఇలా వుంటే అధికార వైసీపీలో మాత్రం ఎన్నికల సరళి అయోమయాన్ని నింపింది. గత 2019 ఎన్నికల కన్నా 1.5శాతం పైగా ఓట్లు పొన్నూరులో నమోదయినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2019లో 83.6శాతం పోలింగ్ నమోదు కాగా, ఈ ఎన్నికలో 84.92 శాతం పోలింగ్ నమోదైంది.



మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న నరేంద్ర కుమార్, టీడీపీ ఏజెంట్ రమాదేవిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నరేంద్ర కుమార్

టీడీపీ కార్యకర్తల జోలికొస్తే క్షమించేది లేదు

● భయపెట్టి.. బెదిరించాలని చూస్తే అంతకు అంత ప్రతిఘటిస్తాం
● అనమర్లపూడిలో టీడీపీ నాయకులపై వైసీపీ నాయకుల దాడి
● బాధితులను పరామర్శించిన ధూళిపాళ్ల నరేంద్ర కుమార్



అనమర్లపూడిలో బాధితులకు నరేంద్ర పరామర్శ

పెదకాకాని, మే 14: టీడీపీ కార్యకర్తల జోలికి వస్తే క్షమించేది లేదని పొన్నూరు టీడీపీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్రకుమార్ స్పష్టం చేశారు. పెదకాకాని మండలం అనమర్లపూడిలో నిన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరుపున పోలింగ్ బూత్‌లలో ఏజెంట్లుగా పనిచేసిన వారిని, తెలుగుదేశం పార్టీ నాయకులపై వైసీపీ రౌడీ మూకలు సోమవారం రాత్రి దౌర్జన్యం చేశారు. ఈ విషయం తెలుసుకున్న పొన్నూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మంగళవారం అనుమర్లపూడి వెళ్లి గాయపడిన వారిని, కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ భయపెట్టి.. బెదిరించాలని చూస్తే అంతకు అంత ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో వారికి తగిన గుణపాఠం చెబుదామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ ఏజెంట్ రమాదేవికి పరామర్శ

పొన్నూరు టౌన్, మే 14: తెలుగుదేశం పార్టీ ఏజెంట్ డొక్కు రమాదేవిని మంగళవారం కూటమి టీడీపీ అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పరామర్శించారు. పట్టణంలోని 25వ వార్డుకు చెందిన 199వ బూత్‌లో డొక్కు రమాదేవి టీడీపీ ఏజెంట్‌గా వున్నారు. సోమవారం పోలింగ్ సమయంలో దొంగ ఓట్లు వేయటానికి ప్రయత్నించిన వైసీపీ మూకలను రమాదేవి అడ్డుకున్నారు. వైసీపీకి చెందిన వట్టిప్రోలు రంగారావు, అంబటి గోపి, అంబటి వెంకట్‌లు రమాదేవిని చంపుతామంటూ బెదిరించారు. ఈ సమాచారం తెలుసుకున్న నరేంద్ర కుమార్ రమాదేవి గృహానికి వెళ్లి పరామర్శించి వైసీపీ మూకల బెదిరింపులుపై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పలువురు కూటమీ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి..

చేబ్రోలు, మే14: మండల పరిధిలోని వేజండ్ల గ్రామానికి చెందిన పఠాన్ దావుద్ ఖాన్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ సమాచరం తెలుగుసుకున్న కూటమి టీడీపీ అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మంగళవారం వేజండ్ల గ్రామానికి చేరుకుని దావుద్ ఖాన్ కుటుంబాని పరామర్శించారు. దావూద్‌ఖాన్ మృతికి నివాళ్లు అర్పించి ప్రమాద సమాచారం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రూ.400 కోసం చెలరేగిన వివాదం

● ఛాతిపై కొట్టడంతో వ్యక్తి మృతి

మంగళగిరి, మే 14: డబ్బుల కోసం చెలరేగిన వివాదంలో ఇద్దరు గొడవ పడు తుండగా మధ్యలో వెళ్లిన మూడో వ్యక్తి చనిపోయాడు. మంగళగిరి పట్టణ పోలీసు లు తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణాజిల్లా పామర్రు మండలం కనుమూరు గ్రా మానికి చెందిన రామవరపు నాగరాజు (38), సుబ్బారావు సోదరులు కూలీ పను ల నిమిత్తం మంగళగిరి వచ్చి శ్రీశైలనగర్‌లో నివాసం ఉంటున్నారు. ఈ నేపథ్యం లో సోమవారం సాయంత్రం రాయలసీమ ప్రాంతానికి చెందిన కొండారెడ్డి అనే వ్యక్తితో సుబ్బారావుకు మద్యం మత్తులో గొడవ జరిగింది. తనకు ఇవ్వవలసిన రూ.400 ఇవ్వాలని కొండారెడ్డి సుబ్బారావుతో ఘర్షణకు దిగాడు. ఈ నేపథ్యంలో నాగరాజు అక్కడకు చేరుకుని తన తమ్ముడితో ఎందుకు గొడవ పడుతున్నావని అడ్డుకున్నాడు. దీంతో కొండారెడ్డి నాగరాజు ఛాతిపై రెండు చేతులతో బలంగా మోదాడు. ఇటీవల గుండె సమస్యతో స్టంట్ వేయించుకున్న నాగరాజు అక్కడికక్కడే కుప్ప కూలిపోయాడు. వెంటనే ఆసుపత్రికి తరలించగా, అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మంగళగిరి పట్టణ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

భార్యపై అనుమానంతో టవర్ ఎక్కి దూకేందుకు యత్నం

దుగ్గిరాల, మే 14: భార్యపై అనుమానంతో సెల్‌టవర్ ఎక్కి వ్యక్తి దూకేందుకు యత్నించిన ఘటన కేఆర్‌కొండూరులో జరిగింది. గ్రామానికి చెందిన షేక్ నాగులా ఏడాదికాలంగా కంచర్లపాలెంలో ఓవ్యక్తికి సంబంధించిన కర్మాగారంలో పనిచేస్తున్నాడు. భార్య ఫాతిమాపై అనుమానంతో మంగళవారం సాయంత్రం స్వగ్రామం కేఆర్‌కొండూరుకు వచ్చి సెల్‌టవర్ ఎక్కి ఆత్మహత్య చేసుకునేందుకు యత్నించాడు. కాగా విషయం తెలుసుకున్న స్థానిక టీడీపీ నాయకుడు కొల్లూరు శివనాగ మల్లేశ్వరరావు, ఇలా చేయడం సరికాదని సర్దిచెప్పడంతో కిందికి దిగివచ్చాడు. ఈ లోగా ఎస్ఐ మహీంద్ర ఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. దీనిపై భార్య ఫాతిమా మాట్లాడుతూ మద్యం తాగిన సమయాల్లో తరచూ ఇలాగే వ్యవహరిస్తుంటాడని, చెబుతోంది.

చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

తెనాలి, మారీసుపేట మే 14: స్థానిక బోసురోడ్డులోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద అన్నదాత సుఖీభవ తెనాలి వారి ఆధ్వర్యంలో చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేశారు. మంగళవారం అన్నదాత సుఖీభవ సభ్యులు మేడికొండ ఆదిత్య, ఆదర్శ్‌లకు ఆశీస్సులు అందిస్తు తాతయ్య, నానమ్మ మేడికొంబ రంగారావు, ఉదయలక్ష్మి దంపతుల మరియు వారి కుటుంబ సభ్యుల సహకారంతో చల్లని మజ్జిగను పాదచారులకు, పట్టణ ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుర్రా శ్రీనివాసరావు, వివి ప్రతాప్, రంగారావు, అబ్దుల్ రజాక్, పోతరాజు శ్రీను, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి పలు రైళ్ల రద్దు

గుంటూరు, మే 14 (ఆంధ్రజ్యోతి): రోలింగ్ కారిడార్ బ్లాక్ కారణంగా పలు రైళ్లను రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. ఈ నెల 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు నెంబరు. 22701 విశాఖపట్టణం-గుంటూరు ఉదయ్ ఏసీ ఎక్స్‌ప్రెస్, నెంబరు.22702 గుంటూరు-విశాఖపట్టణం ఉదయ్ ఎక్స్ ప్రెస్, నెంబరు. 17239 గుంటూరు-విశాఖపట్టణం సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ని రద్దు చేశామని పేర్కొన్నాయి. నెంబరు 17240 విశాఖపట్టణం-గుంటూరు సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ని ఈ నెల 16 నుంచి 27వ తేదీ వరకు రద్దు చేశామని తెలిపాయి. నెం బరు.17201/17202 గుంటూరు-సికింద్రాబాద్-గుంటూరు గోల్కొండ ఎక్స్‌ప్రెస్, నెంబరు. 12705/12706 సికింద్రాబాద్-గుంటూరు-సికింద్రాబాద్ ఇంటర్‌సిటీ ఎక్స్ ప్రెస్ వయా కాజీపేటని ఈనెల 16 నుంచి 22వ తేదీ వరకు రద్దు చేశామన్నారు.

మాదల శకుంతలకు ప్రముఖుల నివాళి

గుంటూరు, మే 14 (ఆంధ్రజ్యోతి): జనచైతన్య గ్రూపు సంస్థల వ్యవస్థాపకురాలు మాదల శకుంతల భౌతికకాయాన్ని పలువురు ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గోరంట్ల బుచ్చయ్యచౌదరి, సీపీఐ రాష్ట్ర నేత ముప్పాళ్ల నాగేశ్వరరావు, మిర్చియార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు తదితరులు మంగళవారం ఆమె భౌతికకాయం వద్ద నివాళులర్పించారు.

కృష్ణబాబు కాలనీలో ఇరువర్గాల ఘర్షణ

● గంజాయి మత్తులో సోదరులపై కర్రలు, రాడ్లతో విచక్షణారహితంగా దాడి

గుంటూరు, మే 14 : స్థానిక నగరం పాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలోని కృష్ణబాబు కాలనీలో మంగళవారం గురువారం మధ్య ఘర్షణ జరిగింది. గంజాయి మత్తులో ఉన్న ఓ వర్గం కర్రలు రాడ్లతో ఇద్దరు సోదరులపై విచక్షణ రహితంగా దాడికి పాల్పడింది. గాయపడిన బాధితులు జీజీహెచ్‌లో చికిత్స పొందుతుండగా అక్కడకు కూడా వెళ్లిన ఈ ముఠా సెలైన్ స్టాండ్‌తో మరోసారి వారిపై దాడికి తెగబడ్డారు. దీంతో వైద్యులు సిబ్బంది రోగులు భయాందోళనకు గుర య్యారు. పోలీసులు రావడంతో నిందితులు పరారయ్యారు. వివరాలు ఇలా ఉన్నాయి. కేవీపీ కాలనీకి చెందిన మున్నా కార్ డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. మంగళవారం సాయంత్రం అదే ప్రాంతానికి చెందిన తన స్నేహితుడైన ప్రభువును మున్నా బావ అంటూ సంబోధించాడు. దీంతో నీకు బావనా.. ఎవడ్రా అంటూ ప్రభువు గొడవ దిగాడు. స్థానికులు సర్ది చెప్పడంతో గొడవ అంతటితో సద్దుమణిగింది. అయితే మున్నా తన తమ్ముడైన హనీఫ్‌తో కలిసి కృష్ణ బాబు కాలనీలోని గ్రిన్ పార్క్ అపార్ట్మెంట్ ఎదురు ఖాళీ స్థలంలో కారుని పార్క్ చేశాడు. అక్కడ సోదరులు కలిసి మద్యం సేవిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభు, కోటి, ప్రవీణ్, లచ్చి తదితరులు కర్రలు ఇనుపరాడ్‌లతో వారిపై విచక్షణారహితంగా కొట్టారు. అదే సమయంలో పక్కన ఉంటున్న యువకులు అడ్డుకునేందుకు రాగా వారిపై కూడా దాడి చేశారు. గాయపడిన బాధితులను జీజేహెచ్‌కు తరలించారు. అయితే ప్రభువు ఆయన అనుచరులు జీజీహెచ్‌కు కూడా వచ్చి మరోసారి బాధితులపై దాడి చేశారు. పోలీసులు రావడంతో పరారయ్యారు. ఈ మేరకు నగరంపాలెం పీఐ మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో ఎస్ రవీందర్‌నాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



దాడిలో ధ్వంసమైన ద్విచక్ర వాహనం

అర్ధరాత్రి రౌడీ షీటర్ల హంగామా

● పరస్పర దాడులు ● ద్విచక్ర వాహనం ధ్వంసం

పొన్నూరు టౌన్, మే 14: పొన్నూరు పట్టణంలో అర్ధరాత్రి ఇద్దరు రౌడీ షీటర్ల మధ్య జరిగిన ఘర్షణ పట్టణంలో సంచలంగా మారింది. సోమవారం అర్ధరాత్రి 1 గంట సమయంలో ఇద్దరు రౌడీషీటర్ల మధ్య ఘర్షణ చెలరేగగా పరస్పరం దాడులకు పూనుకున్నట్లు సమాచారం. ఈ దాడుల్లో ఇరువర్గాలకు చెందిన నలుగురురికి తీవ్ర గాయాలయ్యాయి. దాడుల సమయంలో అక్కడే ఉన్న ద్విచక్ర వాహనంను కర్రలు, రాడ్లతో విచక్షణరహితంగా కొట్టి ధ్వంసం చేశారు. కేవలం చిన్నపాటి వాగ్వివాదాన్ని సాకుగా తీసుకొని రౌడీషీటర్లు ఇద్దరు దాడులకు తెగబడటంతో కూరగాయల మార్కెట్ సెంటర్ ప్రాంతంలలో అలజడి చెలరేగింది. దాడుల సమాచారం తెలుసుకున్న అర్బన్ పోలీసులు ఇరువర్గాలకు చెల్లాచెదురు చేయటంతో సంఘటన స్థలం నుంచి వెళ్లిపోయారు. దీనిపై అర్బన్ సీఐ భాస్కర్‌ను వివరణ కోరగా దాడికి సంబంధించి తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు. జరిగిన సంఘటన తమ దృష్టికి వచ్చింది విచారిస్తున్నట్లు చెప్పారు.

నేటి నుంచి సాక్షిభావనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు

పొన్నూరు టౌన్, మే 14: నేటి నుంచి సుందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత సాక్షి భావ నారాయణ స్వామి నవాహ్నిక బ్రహ్మోత్సవాలు జరగనున్నట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మండేపూడి పానకాలరావు మంగళవారం తెలిపారు. 15న ఉత్సవాలకు అంకురారోపణ చేసి ధ్వజారోహణం చేయనున్నట్లు చెప్పారు. 16న పెండ్లి కుమారుని ఉత్సవం, శేషవాహన సేవ, 17న సరస్వతి అలంకరణలో హంసవాహన సేవ, 18న రామావతారంలో హనుమత్ వాహన సేవ, 19న సింహ వాహన సేవ, 20న రాజాది రాజా వాహన సేవ, 21న కృష్ణుడి అలంకరణలో పొన్నవృక్ష వాహన సేవ, 22న స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం, గజవాహన సేవ, గరుడ వాహన సేవలు నిర్వహించనున్నారు. ఆలయ అనువంశీకర్త ధర్మకర్త రాజావాసిరెడ్డి సుధా స్వరూప్‌బహద్దూర్ మన్నెసుల్తాన్ దొర పర్యవేక్షనలో 23వ తేదిన స్వామి వారి దివ్య రథోత్సవం నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నటట్లు చెప్పారు. 24న వసంతోత్సవం, ధ్వజావరోహణం, హయవాహన సేవ, 25న తెపోత్సవంతో బ్రహ్మోత్సవాల్లో ముగియనున్నట్లు తెలిపారు.



ప్రసంగిస్తున్న న్యాయాధికారి డి.శ్రీనివాసులు

రాజీతో కేసుల సత్వర పరిష్కారం

● న్యాయాధికారి శ్రీనివాసులు

తెనాలి క్రైం, మే 11: కొన్ని తరహా కేసులు సత్వర పరిష్కారానికి రాజీమార్గం ఉత్తమం అని 11వ అదనపు జిల్లా న్యాయాధికారి, మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ డి.శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం కోర్టు ప్రాంగణంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయవాదులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా న్యాయాధికారి మాట్లాడుతూ కొన్ని తరహా కేసులను కక్షిదారులు బేషజాలకు పోకుండా కూర్చుని మాట్లాడుకుంటే అవి సత్వరంగా పరిష్కరించుకోవచ్చునని, ఇలాంటి కేసులను న్యాయవాదులు కూడా వారికి అవగాహన కలిగించి ప్రోత్సహించాలని తెలిపారు. దీనివలన కక్షిదారుల మధ్య ఉన్న సంబంధాలు కూడా దెబ్బతినకుండా ఉంటాయన్నారు. న్యాయస్థానాల్లో కేసులు జరిగితే ఎవరో ఒకరే విజయం సాధిస్తారు. అదే మధ్యవర్తిత్వం ద్వారా రాజీపడితే ఇరువురు విజయం సాధించినట్లేనని ఆయన తెలిపారు. కేసుల్లో రాజీపడినట్లయితే కాలం, ధనం ఆదా అవుతుందన్నారు. ప్రధానంగా భూ స్థల వివాదాలు, కోర్టు వివాదాలు, మోటారు ప్రమాద వివాదాలు, కళాశాలలో జరిగే ర్యాగింగ్ లాంటి వివాదాలు పరిష్కరించుకో దగిన క్రిమినల్ వివాదాలు, వివాహ సంబంధిత వివాదాలు ఇలాంటి వాటిని కక్షిదారులు మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకో గలిగినట్లయితే కేసులు త్వరితగతిన పరిష్కరించుకోవచ్చునన్నారు. ఇలాంటి కేసుల్లో పేదలు, అర్హులైన వారికి న్యాయ సేవాధికార సంస్థ కూడా ఉచిత న్యాయ సహాయం అందిస్తుందని ఈ విషయాలపై న్యాయవాదులు కక్షిదారుల్లో మరింత అవగాహన పెంపొందించాలని కోరారు. కార్యక్రమంలో న్యాయాధికారులు ఎం.శ్రీధర్, షేక్ అబ్దుల్ షరీఫ్, పవన్‌కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బేతాళ ప్రభాకర్, న్యాయవాదులు లీగల్ సర్వీసు సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ బీరం సుందరరావు, పాల్గొన్న మహిళా విభాగపు సభ్యులు

భారతీయ సాహిత్యంలో మాతృమూర్తికి విశిష్ట స్థానం

గుంటూరు(తూర్పు), మే 14: ప్రాచీన భారతీయ సాహిత్యం నుంచి నేటి వరకు కవులు తమ కావ్యాలలో మాతృమూర్తికి విశిష్ట స్థానం కల్పించారని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ బీరం సుందరరావు అన్నారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై గుళ్ళపల్లి సుబ్బారావు సేవా సంస్థ సౌజన్యంతో రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ మాతృదినోత్సవ కార్యక్రమం జరిగింది. సభకు సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ తూనుగుంట్ల రాధాభాయ్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ బీరం సుందరరావు ప్రసంగిస్తూ మన సంస్కృతిలో మాతృమూర్తికి విశిష్ట స్థానం ఉందన్నారు. అందుకే మనం మాతృదేవోభవ అని ముందుగా తల్లికి ప్రణవిల్లు తామన్నారు. సభలో సంస్థ కార్యదర్శి, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వి.నాగ రాజ్యలక్ష్మి, మంజుల తదితరులు ప్రసంగించారు. తొలుత ఆలయ కమిటీ అధ్యక్షుడు సీహెచ్ మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గుళ్ళపల్లి సేవాసంస్థ నిర్వాహకులు గుళ్ళపల్లి రాఘవేంద్రరావు అతిథులను ఘనంగా సత్కరించారు.

అలరించిన భక్తి సంగీత విభావరి

గుంటూరు(తూర్పు), మే 14: నల్లచెరువు కోదండ రామాలయంలో స్వర రాగ సుధా ఆధ్వర్యంలో శిరిడి సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన భక్తి సంగీత విభావరి ఆకట్టుకుంది. గాయకులు కేవీ సాయిబాబాశర్మ, కృష్ణకుమారి బృందం పలు భక్తి గీతాలు శ్రావ్యంగా ఆలపించారు.

అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నమోదైన పోలింగ్ ఇలా...

అసెంబ్లీ	మొత్తం	పురుషులు	మహిళలు	ట్రాన్స్‌జెండర్లు	మొత్తం	పోలింగ్‌శాతం
తాడికొండ(ఎస్‌సీ)	207615	88318	93285	0	181603	87.47
మంగళగిరి	292432	121038	129697	7	250742	85.74
పొన్నూరు	227135	93464	99552	3	193019	84.98
తెనాలి	267624	99368	104449	15	203832	76.16
ప్రత్తిపాడు(ఎస్‌సీ)	267888	107699	113375	16	221090	82.53
గుంటూరు పశ్చిమ	278158	89844	95211	10	185065	66.53
గుంటూరు తూర్పు	250691	86255	90386	11	176652	70.47
మొత్తం	1791543	685986	725955	62	1412003	78.81